**విలేకరులు కావలెను**

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో విలేకరులుగా పనిచేయడానికి ఆహ్వానిస్తున్నాము. సామాజిక దృక్పదం, అవినీతి, అక్రమాలపై అక్షర గళాన్ని వినిపించే దమ్మున్న విలేకరులు 'అక్షర వెలుగు' తెలుగు దిన పత్రికలో పని చేయడానికి ఈ క్రింది మేయిల్ అడ్రస్‌కు వివరాలను పంపండి

Mail: aksharavelugudaily@gmail.com

8985893382

www.aksharavelugu.com

# అక్షర వెలుగు

జనం కోసం - మన అక్షరం

తెలుగు దిన పత్రిక

మంగళ వారం

17. 05. 2022

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్

సంపుటి - 01, సంచిక-80

పేజీలు - 4 వెల రూ. 5

ఎడిటర్ :
గోసుకొండ పృద్విరాజు

Published From Hyderabad Circulated by Hyderabad, Rangareddy, Nalgonda, Karimnagar, Warangal, Mahaboobnagar, Kammam, Medak

## ప్రధాని మోడీ నేపాల్ పర్యటన

### చారిత్రక మాయాదేవి ఆలయంలో పూజలు

**న్యూఢిల్లీ, మే 16 (అక్షర వెలుగు):** ప్రధాని నరేంద్ర మోదీ నేపాల్ పర్యటన ప్రారంభమైంది. సోమవారం నుంచి నాలుగు రోజులు పాటు ఆయన నేపాల్‌లో పర్యటించనున్నారు. నేపాల్‌లో సరిహద్దు సమస్య ప్రారంభమైన తర్వాత.. మోదీ నేపాల్‌లో పర్యటించడం ఇదే ప్రథమం. ప్రధాని మోదీ నేపాల్ చేరుకోగానే నేపాల్ ప్రధాని, ఆయన భార్య, పలువురు మంత్రులు మోదీకి ఘనంగా స్వాగతం పలికారు. ఆ తర్వాత మోదీ బుద్ధ పౌర్ణమిని పురస్కరించుకొని అక్కడి మాయా దేవి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయం పక్కనే వున్న స్తంభం దగ్గర ప్రధానులిద్దరూ దీపాలు వెలిగించారు.



2వ

## అకాల వర్షంతో అన్నదాత కుదేలు

### పలుప్రాంతాల్లో తడిసి ముద్దైన పంట ● పలు ప్రాంతాల్లో తేలికపాటి వర్షాలు

**హైదరాబాద్, మే 16 (అక్షర వెలుగు):** ఆదివారం రాత్రి ఈదురుగాలులు, ఉరుములు, మెరుపులతో కూడిన భారీ వర్షాలకు జగిత్యాల, మెదక్, నిజామాబాద్, నిర్మల్, మేడ్చల్ జిల్లాల్లో అన్నదాతలు అతలాకుతలం అయ్యారు. పలు మండలాలతో గ్రామాల్లో భారీ వర్షానికి వరిధాన్యం తడిసి ముద్దయింది., మొక్కజొన్న, సజ్జ, నువ్వు, మామిడి పంటలు నేలవాలాయి. అకాల వర్షాలతో ఏమి చేయలేని రైతులు ఉక్కిరి బిక్కిరి అవుతున్నారు. పలు గ్రామాల్లో లోతట్టు ప్రాంతాల్లో కొనుగోలు కేంద్రాలు ఉండడంతో ధాన్యం కుప్పలు వరదనీటిలో మునిగిపోయాయి. వరద నీరు ధాన్యం. కుప్పల వద్దకు చెరి ధాన్యాన్ని నీట ముంచాయి. మరోవైపు పంట పొలాలలో వేసిన నువ్వు, మొక్కజొన్న పంటలు నెలకొరిగాయి. కొన్ని చోట్ల పట్టణాల్లో భారీ చెట్లు విరిగి రోడ్లపై, విద్యుత్ తీగలపై పడడంతో విద్యుత్ సరఫరా నిలిచి పోయింది. రాష్ట్రంపై ఉపరితల ద్రోణి ప్రభావం ఉందని, ద్రోణి ప్రభావంతో తేలికపాటి వర్షాలు మరో రెండు రోజులపాటు



2వ



3

## పేదలు సంతోషంగా ఉండాలన్నదే కెసిఆర్ ఆకాంక్ష

### వారి ఆనందం కోసమే డబుల్ ఇళ్ల నిర్మాణం: తలసాని

**హైదరాబాద్, మే 16 (అక్షర వెలుగు):** పేద ప్రజలు ఎప్పుడూ సంతోషంగా ఉండాలని ముఖ్యమంత్రి కేసీఆర్ కోరుకుంటారని రాష్ట్ర పశుసంవర్ధక, మత్స్య, పాడి పరిశ్రమల శాఖల మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్చెప్పారు. పేదల కష్టాలను దూరం చేయాలని, మీరు సంతోషంగా ఉండాలనే విశాలమైన అన్ని



3

## సమీకృత కలెక్టరేట్‌లో అన్ని హంగులు

### పనలు పురోగతిని పరిశీలించిన మంత్రి ఇంద్రకరణ్

**నిర్మల్, మే 16 (అక్షర వెలుగు):** అన్ని హంగులతో సమీకృత కలెక్టరేట్ కార్యాలయాన్ని తీర్చిదిద్దాలని అటవీ, పర్యావరణ శాఖ మంత్రి ఇంద్రకకరణ్ రెడ్డి

## ప్రగతి భవన్ చేరుకున్న సిఎం కెసిఆర్



**హైదరాబాద్, మే 16 (అక్షర వెలుగు):** తెలంగాణ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు ప్రగతిభవన్‌కు చేరుకున్నారు. గత నెల 29 నుంచి ఎర్రవెల్లి ఫామ్‌హౌస్‌లోనే ఉన్న కేసీఆర్ ఇవాళ ప్రగతిభవన్‌కు వచ్చారు. ఇన్ని రోజులూ అందుబాటులో ఉన్న మంత్రులతో ఫామ్‌హౌస్‌లోనే పలుమార్లు సీఎం సమావేశమయ్యారు. అయితే.. ఇవాళ ప్రగతిభవన్‌కు రాగానే పార్టీ ముఖ్యనేతలు, అధికారులతో సమావేశాలు నిర్వహించారు. రాజ్యసభ అభ్యర్థులను సీఎం.. రేపు ఖరారు చేయనున్నారు. అనంతరం ఎల్లుండి మంత్రులు, కలెక్టర్లతో కేసీఆర్ సమావేశం నిర్వహించనున్నారు. ఈ సమావేశంలో పట్టణ ప్రగతి, పల్లెప్రగతిపై సమీక్ష చేయనున్నారు.

## ఐటిలో మనకు పోటి సింగపూర్

### మంత్రికెటీఆర్ వెల్లడి



**హైదరాబాద్, మే 16 (అక్షర వెలుగు):** తెలంగాణకు పోటీ బెంగళూరుతో కాదని.. సింగపూర్, మలేసియా దేశాలతో అని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి కేటీఆర్ అన్నారు. హైదరాబాద్ నగరంలో అద్భుతమైన ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఉందని తెలిపారు. హైదరాబాద్ రాయదుర్గంలో కొలియర్స్, ష్యూరి సంస్థల నూతన కార్యాలయాలను

2వ

## జ్ఞానవాపిలో ముగిసిన సర్వే

కోర్టు ఆదేశాలతో వీడియోలు తీసిన బృందం

బావిలో శివలింగం లభ్యం కావడంతో ఆ ప్రాంతం సీజ్



**వారణాసి, మే 16 (అక్షర వెలుగు):** కాశీ విశ్వనాథుని ఆలయం సమీపంలోని జ్ఞానవాపి మసీదు లోపల శివలింగం బయటపడిన ప్రాంతాన్ని సీల్ చేయాలని స్థానిక యంత్రాంగాన్ని వారణాసి సివిల్ కోర్టు ఆదేశించింది. జ్ఞానవాపి

2వ



3

## నాగోల్ బ్లూ ఫ్యాబ్ స్విమ్మింగ్ పూల్ మూసివేత

### పూల్ ముందు తల్లిదండ్రుల ఆందోళనతో ఉద్రిక్తం

**హైదరాబాద్, మే 16 (అక్షర వెలుగు):** హైదరాబాద్ నగరం నాగోల్‌లోని బ్లూ ఫ్యాబ్ స్విమ్మింగ్ పూల్ ముందు మనోజ్ తల్లిదండ్రుల ఆందోళనకు దిగారు. తమ కొడుకు మృతికి కారణమైన వారిపై చర్యలు తీసుకోవాలని

## అపహరణకు గురైన పసికందు జాడ లభ్యం

### వరంగల్‌లో గుర్తించిన పోలీసులు



**వరంగల్, మే 16 (అక్షర వెలుగు):** రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడలో ఓ పసికందు కిడ్నాప్‌నకు గురైన శిశువు ఆచూకీ లభ్యమైంది. గుర్తు తెలియని ఇద్దరు శిశువును ఎత్తుకువెళ్లగా.. ఇవాళ

3వ

## కరాటే కళ్యాణికి నోటీసులు ఇచ్చాం: కలెక్టర్

**హైదరాబాద్, మే 16 (అక్షర వెలుగు):** కరాటే కళ్యాణి కేసు విషయంలో అధికారులు నోటీస్ ఇచ్చారని కలెక్టర్ శర్మన్ తెలిపారు. ఇప్పటివరకు ఆమె నుంచి ఎలాంటి సమాధానం రాలేదని చెప్పారు. మరోసారి నోటీస్ జారీ చేస్తామని, తర్వాత చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని అన్నారు. పిల్లలను దత్తత తీసుకోవాలంటే కొన్ని రూల్స్ ఉంటాయని దాని ప్రకారమే దత్తత తీసుకునే ప్రక్రియ వుంటుందన్నారు. ఎవరికి నచ్చినట్లు వారు తీసుకుంటే కుదరదని కలెక్టర్ శర్మన్ స్పష్టం చేశారు. చట్టానికి విరుద్ధంగా వెళ్తే మూడేళ్ల జైలు శిక్ష పడుతుందని తెలిపారు.

## ప్రత్యామ్నాయ పంటలకు ప్రోత్సాహం



### రైతువేదికల ద్వారా అవగాహన కల్పించాలి

### అధికారులకు సూచించిన మంత్రి నిరంజన్ రెడ్డి

**సూర్యాపేట, మే 16 (అక్షర వెలుగు):** జిల్లాలో ప్రత్యామ్నాయ పంటల సాగు విధానంపై రైతు వేదికల ద్వారా రైతులకు పూర్తి స్థాయి అవగాహన కల్పించాలని

2వ

## బంగాళాఖాతంలో విస్తరించిన నైరుతిపవనాలు



**హైదరాబాద్, మే 16 (అక్షర వెలుగు):** బంగాళాఖాం, అండమాన్ నికోబార్ దీవుల్లో రుతుపవనాలు మరింత విస్తరించాయి. సముద్ర ఉష్ణోగ్రత,

2వ



3

## కోర్టులో లొంగిపోయిన క్యాషియర్

**హైదరాబాద్, మే 16 (అక్షర వెలుగు):** వనస్థలిపురంలోని బ్యాంక్ ఆఫ్ బరోడా చోరీ కేసులో కీలక పరిణామం చోటుచేసుకుంది. దొంగతనం ఆరోపణలు ఎదుర్కొంటున్న

## బర్త్‌డే పేరుతో బాలికకు బాల్య వివాహం

- సంచారజాతి తల్లిదండ్రులు నిర్బంధ పెళ్లి
- ఐసిడిఎస్ అధికారుల ఫిర్యాదుతో పోలీసుల ప్రవేశం



**రంగారెడ్డి, మే 16 (అక్షర వెలుగు):** జిల్లా పరిధిలోని కేశంపేట మండలం పాపిరెడ్డిగూడలో బాల్య వివాహం జరిపించారు. 12 ఏండ్ల వయసున్న బాలికను 35 ఏండ్ల వ్యక్తికి కట్టబెట్టారు. ఎవరికి ఎలాంటి అనుమానం రాకుండా.. పుట్టిన రోజు వేడుకల పేరుతో ఈ వివాహ వేడుకను తల్లిదండ్రులు నిర్వహించారు. అయితే తనకు ఈ పెళ్లి ఇష్టం లేదని బాలిక తన బంధువుల ఇంటికి వెళ్లింది. తల్లిదండ్రులు అక్కడికి వెళ్లి.. బంధువులతో గొడవ పెట్టుకున్నారు. ఈ క్రమంలో ఆ పాప

2వ

## దేశాన్ని రెండువర్గాలుగా విభజిస్తున్న మోడీ

- పేదులు,ధనవంతుల మధ్య పెరుగుతున్న అంతరం
- పారిశ్రామికవేత్తల కోసం మాత్రమే పనిచేస్తున్న ప్రభుత్వం
- మోడీ హయాంలో ఆర్థిక వ్యవస్థ దారుణం
- రాజస్థాన్ పర్యటనలో రాహుల్ విమర్శలు

**న్యూఢిల్లీ,మే16(ఆర్ఎన్ఎ):** దేశాన్ని విభజించాలని ప్రధాని మోదీ ప్రయత్నిస్తున్నారని కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ విరుచుకుపడ్డారు. పారిశ్రామికవేత్తలకు ఒక దేశం, పేదలు అణగారిణ వర్గాలతో కూడిన మరో దేశాన్ని సృష్టిస్తున్నారని మండిపడ్డారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ దేశాన్ని రెండుగా మార్చుతు న్నారని కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ ఆరోపించారు. హిందుస్థాన్ ధనిక, పేద అనే దేశాలుగా మారి పోయిందని పేర్కొన్నారు. కాంగ్రెస్ అందరినీ కలుపుకొంటూ వెళ్తుంటే.. భాజపా ప్రజలను విభజిస్తోందని ఆరోపించారు. ఆదివాసీల ప్రాబల్యం అధికంగా ఉండే దక్షిణ రాజస్థాన్‌లోని బంస్వారా ప్రాంతంలో





2వ

## రైతు సంక్షేమాన్నితట్టుకోలేకపోతున్న బిజెపి

### అందుకే పదేపదే విమర్శలుచేస్తున్న నేతలు

### బిజెపి తీరుపై మండిపడ్డ మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి



**నిజామాబాద్, మే 16 (అక్షర వెలుగు):** తెలంగాణలో రైతునామ సంవత్సరం నడుస్తోందని మంత్రి వేములప్రశాంత్రెడ్డి అన్నారు. రైతులకు 24 గంటల కరెంట్ అందివ్వడంతో పాటు, ఎకరాలకు5వేల ఆర్థిక సాయం అందుతోందని అన్నారు. సిఎం కెసిఆర్ సంకల్పంతో రైతులకు మహర్దశ వచ్చిందదని అన్నారు. 24 గంటల కరెంట్ కారణంగా పంటల దిగుబడి పెరిందని, అలాగే వాణిజ్యపంటలకు మొగ్గుచూపాలని రైతులకు విజ్ఞప్తి చేశారు. పామాయిల్ లాంటి సాగును చేపట్టాలని ఈ మేరకు ఆయన రైతులకు సూచనల చేశారు. తెలంగాణలో జరుగుతున్న అభివృద్ధికార్యక్రమాలను చూసి బిజెపి తట్టుకోవడం లేదన్నారు. అలాగే ప్రతి రైతు పొలాలకు సాగునీరు అందించడమే లక్ష్యంగా కేసీఆర్ సర్కారు పనిచేస్తోందని అన్నారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ధరణి పోర్టల్ రైతులకు ఎంతగానో మేలు జరుగుతుందని

2వ

## తెలంగాణ భూముల్లో కెమికల్ వ్యర్థాలు

### అగ్రివర్సిటీ అధికారుల వెల్లడి

**హైదరాబాద్, మే 16 (అక్షర వెలుగు):** తెలంగాణ పంట భూముల్లో ప్రమాదకర భాస్వర నిల్వలు ఉన్నట్టు ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం షాక్ ఇచ్చింది. ఇటీవల యూనివర్శిటీ నిపుణులు నిర్వహించిన సర్వేలో పొలాల్లో భాస్వరం నిల్వలు పేరుకుపోయాయని వెల్లడించారు. రాష్ట్రంలోని 208 మండలాల్లో డేంజర్ స్థాయిలో కెమికల్ మోతాదులు మించినట్టు యూనివర్శిటీ వెల్లడించింది. మరో 154 మండలాల్లో అత్యధికం, 5 మండలాల్లో తక్కువ స్థాయిలో భాస్వర నిల్వలు



2వ

## పేదల అభివృద్ధి లక్ష్యంగా కార్యక్రమాలు

- డబుల్ ఇళ్లతో ఆడబిడ్డలకు భరోసా
- ఇళ్లు కట్టించి ఇవ్వాలన్న ఆలోచన గతంలో లేదు
- బీసీ సంక్షేమ శాఖ మంత్రి గంగుల కమలాకర్



**కరీంనగర్, మే 16 (అక్షర వెలుగు):** పేదల అభివృద్ధి లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తుందని బీసీ సంక్షేమ శాఖ మంత్రి గంగుల కమలాకర్ అన్నారు. రాష్ట్రంలోని ఆడబిడ్డలు అందరూ సంతోషంగా ఉండాలనేదే కెసిఆర్ లక్ష్యమని అన్నారు. డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల నిర్మాణంతో పేదల కల సాకారం

2వ

# సంపాదకీయం

## ప్రజలకు దగ్గరయ్యేందుకు కాంగ్రెస్ తహతహ !

కాంగ్రెస్ పార్టీ ఆత్మవిమర్శ చేసుకుంది. ప్రజల వద్దకు వెళ్లాలని ఓ మంచి నిర్ణయం తీసుకుంది. ఇంతకాలం తమకు బడుగుబలహీన వర్గాలు,మైనార్టీలు అండగా ఉన్నారని భావించినా గత రెండు ఎన్నికల్లో బొక్కబోర్లా పడ్డది. రాష్ట్రాల ఎన్నికల్లోనూ అదే పరాభవం ఎదురయ్యింది. ఈ క్రమంలో ఉదయ్‌పూర్ వేదికగా జరిగిన మూడ్రోజుల కాంగ్రెస్ చింతనా శిబిరంలో ప్రజలతో మన బంధం తెగిపోయిందని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ఎట్టకేలకు అంగీకరించారు. దీనిని పునరుద్దరించుకోవాల్సిన అవసరం ఉందని గుర్తించారు.దేశవ్యాప్తం గా మళ్లీ బలం పుంజుకోవడానికి, దూరమైన వర్గాలను దగ్గరకు చేర్చుకునేందుకు పాదయాత్రలు, ఆందోళన లకు శ్రీకారం చుట్టాలని కాంగ్రెస్ చింతన్ శిబిర్ నిర్ణయించింది. ఈక్రమంలో కన్యాకుమారి నుంచి కశ్మీరు వరకు పాదయాత్ర చేపట్టాలని నిర్ణయం తీసుకుంది. నిరుద్యోగం, ధరల పెరుగుదల వంటి అంశాలపై జూన్ 15నుంచి అన్ని జిల్లాల్లో జనజాగరణ్ యాత్ర 2వ దశ ప్రారంభించనున్నట్లు ప్రకటించింది. మొత్తంగా ఇంత కాలం ప్రజలకు దూరంగా ఉంటూ వచ్చిన కాంగ్రెస్ ఇక కార్యక్రమాలు, ఆందోళనల ద్వారా ప్రజలకు చేరువ కావాలన్న సంకల్పం మంచిదే. అయితే ప్రజలు ఎందుకు దూరమ్యారో..వారిని ఎలా దరికి చేర్చుకోవాలో ఆత్మపరిశీలన కూడా అవసరమే. గత పదేళ్ల యూపిఎ హయాంలో జరిగిన పొరపాట్లను, కుంభకోణాలపై ప్రజలకు వివరణ ఇచ్చుకోవాలి. స్వాతంత్య్రం తామే తెచ్చామని, అభివృద్ధి అంతా తమ హయాంలోనే జరిగిందని గగొప్పలు చెప్పుకోవడం మానాలి. దేశవ్యాప్తంగా బలం పుంజుకోవడానికి, దూరమైన వర్గాలను దరిజేర్చుకునేందుకు కాంగ్రెస్ యాత్రలుచేపట్టడం మంచిదే అయినా..ప్రజలకు ఏంచేయబోతున్నారో.. చెప్పుకునేందుకు సిద్దంగా ఉండాలి. కన్యాకుమారి నుంచి కశ్మీరు వరకు 'భారత్ జోడో యాత్ర' పేరిట పాదయాత్ర చేపట్టనున్నట్లు పార్టీ అధ్యక్షురాలు సోనియాగాంధీ వెల్లడించిన దరిమిలా ప్రజల సమస్యలపై స్పష్టమైన అవగాహన, పరిష్కరించే చర్యలపై చర్చించాలి. రాజస్థాన్‌లోని ఉదయ్‌పూర్‌లో మూడ్రోజుల పాటు 'నవసంకల్ప్ చింతన్ శిబిర్' పేరిట కాంగ్రెస్ నిర్వహించిన మేధో మథన సదస్సు ఆదివారం ముగిసింది. 450 మందికిపైగా ప్రతినిధులు విస్తృతంగా చర్చించిన అంశాలను క్రోడీకరించి 'ఉదయ్‌పూర్ డిక్లరేషన్' పేరిట ఆమోదించారు. భావి కార్యాచరణను, సంస్థాగత సంస్కరణలను అందులో ప్రముఖంగా ప్రస్తావించారు. ప్రధాని మోదీ హయాంలో సమాజంలో వివిధ వర్గాల మధ్య సామరస్యం దెబ్బ తిందని.. సామరస్యాన్ని పరిరక్షించేందుకు, రాజ్యాంగ విలువలను కాపాడేందుకు అక్టోబరు 2న గాంధీ జయంతి నుంచి 'భారత్ జోడో యాత్ర' ఏడాదిపాటు ప్రారంభించాలని నిర్ణయించారు. నిరుద్యోగం, ధరల పెరుగుదల వంటి సమస్యలపై వచ్చే నెల 15 నుంచి దేశంలోని అన్ని జిల్లాల్లో 'జనజాగరణ్ యాత్ర' రెండో దశను ప్రారంభించాలని నిర్ణయించినట్లు తెలిపారు. వచ్చే అసెంబ్లీ, లోక్‌సభ ఎన్నికలకు పార్టీని పూర్తి సన్నద్ధం చేసే 'నవ సంకల్ప్' రోడ్‌మ్యాప్‌ను కూడా 'డిక్లరేషన్' ఆమోదించింది. అన్ని స్థాయిల పదవుల్లో ప్రస్తుతం ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ, మైనారిటీలకు ఇస్తున్న 20 శాతం ప్రాతినిధ్యాన్ని 50 శాతానికి పెంచాలని, ఉపకులాలకు కూడా అత్యధిక ప్రాధాన్యమివ్వాలని చింతన్ శిబిర్ నిర్ణయించింది. నిజానికి ఈ వర్గాలన్నీ తొలుత కాంగ్రెస్ వెన్నంటే ఉన్నాయి. కానీ ప్రకటలనకే పరిమితం అయిన వీరి పురోభివృద్ధి ఆచరణలో కానరాలేదు. కాలక్రమంలో ఈ వర్గాలన్ని క్రమంగా దూరం అవుతూ వచ్చాయి. దీంతో మలజ్జీ ఈ వర్గాలను దగ్గరకు చేర్చుకునే అవసరం ఏర్పడింది. ప్రజలను దదూరం చేసుకున్నామన్న బాధను రాహుల్ గుర్తించారు. అందువల్ల సుదీర్ఘ ప్రణాళిక అవసరం. పార్లమెంటు, అసెంబ్లీల్లో ఓబీసీలకు రిజర్వేషన్ కల్పించాలని, మహిళా రిజర్వేషన్ బి ల్లు కోసం పోరాడాలని.. బలహీనవర్గాలు, మైనారిటీలకు ఇచ్చే కోటాలో మహిళలకూ ప్రాతినిధ్యం కల్పించాలని నిర్ణయించింది. అలాగే యువతకు పెద్దపీట వేసే దిశగా 2024 నుంచి లోక్‌సభ, అసెంబ్లీ ఎన్నికల్లో సగం టికెట్లు 50 ఏళ్లలోపు వారికే ఇవ్వాలని తీర్మానించింది. సంస్థాగతంగా చేయాల్సిన మార్పులకు సంబంధించి చింతన్ శిబిర్‌లో వివిధ కమిటీలు చేసిన సూచనలను పరిశీలించిన వర్కింగ్ కమిటీ అనేక కీలక నిర్ణయాలు తీసుకుందని కాంగ్రెస్ వర్గాలు తెలిపాయి. ఇక ఒకే కుటుంబానికి ఒకే టికెట్ అన్న నినాదంతో కొంతయినా కుటుంబ పెత్తనానికి కత్తెర వేశారు. పార్టీలో ఇది ఏ మేరకు అమలవు తుందన్నది చూడాలి. 2024 ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని.. పార్టీ సంస్థాగత స్వరూపం, పదవుల నియామక నిబంధనలు, కమ్యూనికేషన్లు, పబ్లిసిటీ, ప్రజలకు చేరువ కావడం, నిధులు, ఎన్నికల నిర్వహణ వంటి అంశాల్లో సంస్కరణలు ఉంటాయని తెలియచేశారు. ప్రస్తుత కష్టనష్టాలను కచ్చితంగా అధిగమి స్తామని, ఇదే మన సంకల్పమని సోనియా ప్రకటించారు. ఇదంతా బాగానే ఉన్నా కొన్ని విప్లవాత్మక విషయాల్లో మోడీ తీసుకున్న నిర్ణయాలపై పార్టీ వైఖరిని చర్చించలేదు. కాశ్మీర్, ఉమ్మడి పౌరస్మృతి వంటి విషయాలు చర్చించలేదు. ప్రభుత్వరంగ సంస్థలను మోడీ ప్రభుత్వం విచ్చలవిడిగా అమ్ముతున్న క్రమంలో దీనిని అడ్డుకోవడానికి ఏం చేయబోతున్నారో చెప్పలేదు. కరోనా అనంతర విపత్క పరిస్థితుల్లో ఆర్థికరంగం కుదేలయ్యింది. దీన్ని ఎలా చేస్తే ముందుకు పోతామో ఓ విధానపత్రం ప్రకటించి ఉంటే బాగుండేది. తమ పార్టీ అధికారంలోకి వస్తే ఈవీఎంలను తొలగిస్తామని, వాటి స్థానంలో బ్యాలెట్లను పునరుద్ధరిస్తామని అన్నారు. ఇలా అన్ని విషయాల్లో కాంగ్రెస్ వైకరి ఇదని ప్రకటించి ఉంటే ప్రజలు నమ్మేవారు. మొత్తంగా దూరమైన ప్రజలను దగ్గరకు చేర్చుకునే క్రమంలో ఎలాంటి విధానాలు ఉండబోతున్నాయో కూడా చెప్ప లేదు. అలా చెప్పివుంటే కాంగ్రెస్ పార్టీపై విశ్వసనీయత పెరిగేది.

పృథ్వీరాజ్ గోసుకొండ
ఎడిటర్

# త్వరగా ఎన్నికలకు విపక్షాల ఎదురుచూపు

♦అధికార పార్టీలు ఎన్నికలకు వెళతాయంటూ ప్రచారం
♦ముందస్తు ఎన్నికల ప్రచారంలో టిడిపి, బిజెపిలు



**హైదరాబాద్/అమరావతి, మే 16 (అక్షర వెలుగు):** ఉభయ తెలుగు రాష్ట్రాల్లో నిర్దేశించిన గడువుకే ఎన్నికలు జరుగుతాయని ఇద్దరు సిఎంలతో పాటు, పార్టీ నేతలుకూడా పదేపదే ప్రకటించినా విపక్ష పార్టీలకు మాత్రం త్వరగా ఎన్నికలకు వెళ్లాలన్న తొందర కనపిస్తోంది. అందుకే ఆయా పార్టీల నేతలు పొత్తులు, ఎత్తులతో అధికార పార్టీలను నిలదీసే పనిలో పడ్డాయి. నిర్ణీత గడువుమేరకే ఎన్నికలకు వెళతామని ఎపి ప్రభుత్వ సలహాదారు జగన్ సహా మంత్రులు పదేపదే చెప్పారు. తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్ కూడా ముందస్తు ఎన్నికల ప్రసక్తే లేదన్నారు. కేంద్రమోంమంత్రి మాత్రం కెసిఆర్ ఎప్పుడు ఎన్నికలకు వెళ్లినా సిద్దమని ప్రకటించారు. అయితే ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి మాత్రం ముందస్తు ఏర్పాట్లు చేసుకుంటున్నరన్న భ్రమలు కల్పించే ప్రచారంలో టిడిపి నిమగ్నం అయ్యింది. త్వరగాఎన్నికలు జరగాలని టిడిపి కోరుకుంటోంది. శాసనసభ్యులందరూ ప్రజల్లోనే ఉండాలని ముఖ్యమంత్రి స్వయంగా ప్రకటించడంతో ముందస్తు ఎన్నికలకు రంగం సిద్ధమైనట్టే అని పార్టీ నాయకులు నిర్ధారణకు వచ్చారు. ముందస్తు ఎన్నికలకు వెళ్లాలనుకోవడం లేదని పదేపదే చెబుతున్నా..వెళతారని, దానికి ఫలానా కారణాలు ఉన్నాయని ప్రచారం చేసుకుంటున్నారు. నిజానిక జగన్ రెండేళ్లముందుగానే ప్రజల్లోకి వెళ్లాల్సిన అవసరం లేదు. కేంద్రంలోని పెద్దలతో తనకు సత్సంబంధాలు ఉన్నందున ముందస్తుకు వెళితే వారి అండదండలు లభిస్తాయని జగన్ నమ్మకంగా ఉన్నారంటూ తెలుగుదేశమే ప్రచారం నిర్వహించడం మరో ఎత్తుగడగా చెప్పుకోవాలి. శాసనసభను రద్దుచేసి, వచ్చే ఏడాది మార్చిలోగా ఎన్నికలు జరిపించేలా కేంద్ర సహకారం తీసుకోవాలని ముఖ్యమంత్రి దాదాపుగా ఒక నిర్ణయానికి వచ్చారని చెబుతున్నారు. తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్ కూడా జగన్ బాటలోనే అదే సమయంలో శాసనసభను రద్దుచేసి ఎన్నికలకు వెళ్లాలని భావిస్తున్నట్లుగా బిజెపి తన ప్రచారంలో చెప్పుకుంటోంది. నిజానికి మరో ఉడాది ముందే ఎన్నికలకు వెళ్లాల్సిన అవసరం కెసిఆర్‌కు లేదు. ఇటీవలి కాలంలో కేంద్ర ప్రభుత్వంతో తెలంగాణ ప్రభుత్వానికి సంబంధాలు పూర్తిగా క్షీణించాయి. దీంతో ఆయన బిజెపి లక్ష్యంగా విమర్శలకు పదను పెడుతున్నారు. ఇదే అదనుగా బిజెపి కెసిఆర్ ముందస్తుకు వెళతారంటూ ప్రచారం చేస్తోంది. కొత్త అప్పులు పుట్టకపోతే ప్రభుత్వం ప్రకటించిన పలు పథకాలు నిలిచిపోతాయని, అదే జరిగితే ప్రజల్లో ప్రభుత్వంపై వ్యతిరేకత పెరిగే ప్రమాదం ఉందని కేసీఆర్,జగన్ భయపడుతున్నట్లుగా ఓ పుకారును వ్యాపితం చేస్తున్నారు. మామూలుగా అయితే తెలంగాణలో వచ్చే ఏడాది నవంబరులో ఎన్నికలు జరగాలి. నిజానికి ప్రజల్లో ఓ రకమైన చర్చను తీసుకుని వచ్చే క్రమంలో విపక్ష టిడిపి ఎపిలో పుకార్లను బలంగా ప్రచారం చేస్తోంది. తెలుగుదేశం, జనసేన పార్టీల మధ్య పొత్తు ఖాయం అన్నట్టుగా సంకేతాలు వస్తున్నందున, అందుకు అనుగుణంగా జగన్ వ్యూహాలు రూపొందించుకుంటున్నారంటూ మరో ప్రచారంచేస్తోంది. బీజేపీ కలసి వచ్చినా రాకపోయినా తెలుగుదేశం పార్టీతో జతకట్టాలని జన సేనాని పవన్ కల్యాణ్ దాదాపుగా ఒక నిర్ణయానికి వచ్చారని టిడిపి పుకార్లను వదులుతోంది. తాము తెలుగుదేశం పార్టీతో చేతులు కలపబోమని, తమ పొత్తు జనసేనకే పరిమితమని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు సోము వీర్రాజు చేసిన వ్యాఖ్యల నేపథ్యంలో ఈ పుకార్లు వచ్చాయి. ముందస్తు ఎన్నికలు జరిగినా జరగకపోయినా తెలుగుదేశం జనసేన మధ్య పొత్తు ఉంటుందని జగన్‌రెడ్డి మాత్రం బలంగా నమ్ముతున్నది. పసవన్ కళ్యాణ్ను లక్ష్యంగాచేసుకుని వైసిపి నేతలు విమర్శలు చేస్తున్నారు. ఈ కారణంగానే దమ్ముంటే అన్ని స్థానాలకూ పోటీ చేయాలని పవన్ కల్యాణ్‌ను రెచ్చగొట్టే ప్రయత్నాలను వైసీపీ నాయకులు మొదలెట్టారు. తెలుగుదేశం పార్టీ ఒంటరిగా పోటీ చేసి జగన్‌ను ఎదుర్కోలేదని కూడా ప్రచారం చేస్తున్నారు. ఏ కారణం వల్లనైనా పొత్తు కుదరకపోతే ఈ ప్రచారం తమకు ఉపయోగపడుతుందని వైసీపీ నాయకులు భావిస్తున్నారు. ఇకపోతే ఎన్నికలు ఎప్పుడు వచ్చినా మళ్లీ అధికారంలోకి రావడం ఖాయమని జగన్ భావిస్తున్నారు. వైసిపి చేపట్టిన 'గడప గడపకు మన ప్రభుత్వం' కార్యక్రమం ఎన్నికల కోసమే అన్నట్లుగా టిడిపి భావిస్తోంది. తెలంగాణలో కేసీఆర్ ప్రభుత్వాన్ని సతాయిస్తున్న కేంద్ర ప్రభుత్వం జగన్ ప్రభుత్వం విషయంలో ఉదారంగా వ్యవహరిస్తున్నదని గులాబీ శ్రేణులు భావిస్తున్నాయి. పేద ప్రజల సంక్షేమం కోసం తాను నిరంతరం పరితపిస్తున్నందుకే అందరూ తనపై కత్తిగట్టి తనకు వ్యతిరేకంగా కుట్రలు చేస్తున్నారని జగన్ ఎదురుదాడి చేస్తున్నారు. తనకు వ్యతిరేకంగా వార్తలు ప్రచురించే, ప్రసారం చేసే పత్రికలు, ప్రసార సాధనాలు తనపై కుట్ర చేస్తున్నాయని ఆయన విమర్శిస్తున్నారు. ప్రజల ముందు మాత్రం తాను పేదలకోసం పరితపిస్తుంటే దుష్ట శక్తులు అడ్డుకుంటున్నా యని ప్రచారం చేస్తున్నారు. అక్క చెల్లెమ్మలను ఆదుకుందామనుకుంటే దుష్ట చతుష్టయం అడ్డుకుం టోందని జగన్ ఇటీవల పదేపదే ఎదురుదాడికి దిగుతున్నారు. మొత్తంగా ఎపిలోనూ, తెలంగాణలోనూ విపక్షాలు మైండ్‌గేమ్ ఆడుతున్నాయి. వారికి ఇప్పటికిప్పుడు ఎన్నికలు రావాలని కోరుకుంటున్నారు.

# ఎర్రబెల్లి ట్రస్ట్ అధ్వర్యంలో ఉచిత శిక్షణా శిబిరం

## పాలకుర్తిలో ప్రారంభించిన మంత్రి ఎర్రబెల్లి



**జనగామ, మే 16 (అక్షర వెలుగు):** పంచాయతీరాజ్ శాఖల మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు సోమవారం జనగామ జిల్లా పాలకుర్తిలోని బషారత్ గార్డెన్స్‌లో ఎర్రబెల్లి ట్రస్ట్ అధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉచిత ఉపాధి, ఉద్యోగ శిక్షణ శిబిరాన్ని ప్రారంభించారు. పిల్లలకు పెడుతున్న భోజన వసతి ఏర్పాట్లను పరిశీలించారు. అనంతరం శిక్షణకు వచ్చిన ఉద్యోగార్థులతో కలిసి భోజనం చేశారు. ఈ సందర్భంగా మంత్రి ఎర్రబెల్లి మాట్లాడుతూ.. గత కొన్నేళ్లుగా ఉషా దయాకర్ రావు అధ్వర్యంలో ఎర్రబెల్లి ట్రస్ట్ సేవా కార్యక్రమాలు దిగ్విజయంగా కొనసాగుతున్నాయన్నారు. కరోనా సమయంలో నిరుపేదలకు నిత్యావసర వస్తువులు, అంబులెన్స్ లు వంటివి ఎన్నో చేశాం. అలాగే ఈ ఉచిత ఉపాధి, ఉద్యోగ శిక్షణ కార్యక్రమాలను కూడా నిర్వహిస్తున్నామని అన్నారు. పాలకుర్తి నియోజకవర్గంలోని నిరుద్యోగులకు అందుబాటులో ఉండటానికి వీలుగా అటు తొర్రూరులో తొర్రూరు, రాయపర్తి, పెద్ద వంగర మండలాలకు, ఇటు పాలకుర్తిలో పాలకుర్తి, కొడకండ్ల, దేవరుప్పుల మండలాల వాళ్లకు ఉచిత శిక్షణ ఇస్తున్నామని పేర్కొన్నారు. ఈ శిక్షణ వల్ల ఇప్పటికే చాలా మంది ఉద్యోగాలు పొందారు. మరికొంత మంది ఉద్యోగాలు పొందాలన్నదే మా సంకల్పం అన్నారు.పట్టుదల ఉంటే ఏదైనా సాధించవచ్చు. కష్టపడి చదవండి. ఇష్టమైన ఉద్యోగాన్ని సాధించండని నిరుద్యోగులకు సూచించారు. ప్రభుత్వ ఉద్యోగాలు పొందాలనే వాళ్లకు ఇది మంచి అవకాశం అన్నారు. ఎర్రబెల్లి ట్రస్ట్ ఆధ్వర్యంలో మరిన్ని శిక్షణ కేంద్రాలు ఏర్పాటు చేస్తామన్నారు. కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

# బర్త్‌డే పేరుతో బాలికకు బాల్య వివాహం



(మొదటి పేజీ తరువాయి) అక్కడ్నుంచి వెళ్లిపోయింది. మొత్తంగా ఈ విషయం ఐసీడీఎస్ అధికారులకు చేరింది. దీంతో ఐసీడీఎస్ అధికారులు పాపిరెడ్డిగూడ చేరుకుని బాధితురాలిని చేరదీశారు. తనకు బర్త్ డే పేరిట పెళ్లి జరిపించారని బాధిత బాలిక గ్రామస్తులకు, ఐసీడీఎస్ సిబ్బందికి తెలిపింది. ఐసీడీఎస్ సిబ్బంది ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు. తనకు చేస్తుంది పుట్టిన రోజు కాదు.. పెళ్లి అనీ.. అంతే ఒక్కసారిగా అక్కడి నుంచి లేచి ఈ పెళ్లి వద్దని అరిచింది. తన వాళ్లను బతిమిలాడింది. 'నాకు ఈ పెళ్లి వద్దంది'.. అయినా వాళ్లు వినలేదు. బలవంతంగా ఆ మూడున్నర పదుల వ్యక్తితో ఆ చిన్నారికి ముడి పెట్టేశారు. అభం శుభం తెలియని ఆ చిన్నారి జీవితాన్ని అంధకారం చేశారు. దేశంలో బాల్య వివాహాల పట్ల నిషేధం ఉన్నా.. కొందరు తల్లిదండ్రుల ఆలోచనా ధోరణికి నిలువుటద్దం. రంగారెడ్డి జిల్లా కేశంపేట మండలం పాపిరెడ్డిగూడలో ఈ దారుణం చోటుచేసుకుంది. 12 ఏళ్ల బాలికకు 35 ఏళ్ల వ్యక్తితో తల్లిదండ్రులు పెళ్లి జరిపించారు. పుట్టినరోజు వేడుకల పేరుతో బాలికకు పెళ్లి చేశారు. దీంతో బాలిక.. పెళ్లి విషయాన్ని ఐసీడీఎస్ సిబ్బంది, గ్రామస్థులకు తెలిపింది. అనంతరం పెళ్లి ఇష్టం లేదని బంధువుల ఇంటికి వెళ్లింది. దీంతో బాలిక ఉన్న చోటుకు వచ్చి బంధువులతో తల్లిదండ్రులు వాగ్వాదానికి దిగారు. వాగ్వాదంతో బంధువుల ఇంటి నుంచి బాలిక వెళ్లిపోయింది. ఐసీడీఎస్ సిబ్బంది ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

# నాంచారమ్మ జాతరలో పాల్గొన్న తలసాని

**యాదాద్రి భువనగిరి, మే 16 (అక్షర వెలుగు):** జిల్లాలోని భూదాన్ పోచంపల్లి మండలం పిల్లాయిపల్లిలోని ఎరుకల నాంచారమ్మ జాతరకు మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ హాజరయ్యారు.



ఈ సందర్భంగా అమ్మవారిని దర్శించుకుని పూజలు నిర్వహించారు. అలాగే నూతనంగా నిర్మిస్తున్న అమ్మవారి ఆలయాన్ని పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. టీఆర్ఎస్ పాలనలోనే ఆలయాలకు మహర్దశ పట్టిందన్నారు. సీఎం కేసీఆర్ ఆలయాల అభివృద్ధికి భారీగా నిధులు కేటాయిస్తున్నారని పేర్కొన్నారు. జాతరకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు ఉన్నారు.

# ఇంకెప్పుడు ధాన్యం కొంటారు

## వర్షాలతో రైతుల్లో ఆందోళన: కాంగ్రెస్



**హైదరాబాద్, మే 16 (అక్షర వెలుగు):** వర్షాకాలం ప్రవేశిస్తున్నా ఇప్పటికీ పూర్తిస్థాయి ధాన్యం సేకరణ చేపట్టలేదని కాంగ్రెస్ విమర్శించింది. టీఆర్ఎస్ తమది రైతు ప్రభుత్వం అని చెప్పుకోవడమే తప్ప రైతులకు చేసిందేమిలేదని టీపీసీసీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌ఛార్జ్ మాణిక్కం ఠాగూర్ విమర్శించారు.ధాన్యం కొనుగోళ్లలో ఆలస్యం కారణంగా రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. అసలు ధాన్యం కొనుగోళ్లలో ఎందుకు ఆలస్యం అవుతుందని ఆయన ప్రశ్నించారు. ధాన్యం కల్లాల్లలో ఉన్నప్పుడు ఎందుకు టార్పాలిన్ కవర్లు సిద్ధం చెయలేదని నిలదీశారు. ఈ వారంలో వర్షాలు పడతాయని తెలిసినా ఇంతగా నిర్లక్ష్యంగా వ్యవహరించడం సిగ్గుచేటన్నారు. తడిసిన ధాన్యంతో ఒకవైపు రైతులు ఇబ్బందులు పడుతుంటే సీఎం కేసీఆర్ మాత్రం ఫాంహౌస్ లో కూర్చొని చోద్యం చూస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.

# రైతు సంక్షేమాన్ని తట్టుకోలేకపోతున్న బిజెపి

(మొదటి పేజీ తరువాయి) అన్నారు. పైసా ఖర్చు లేకుండా ఎన్నో ఏళ్లుగా ఉన్న భూ సమస్యలను ప్రభుత్వ ఆదేశాల మేరకు రెవెన్యూ అధికారులు గ్రామగ్రామాన తిరుగుతూ భూ సమస్యలను పరిష్కరించడం సంతోషకరమన్నారు. అలాగే అర్హులైన వారికి వెంటనే వారసత్వపు పట్టాలను రెవెన్యూ సిబ్బంది అందజేస్తున్నారని అన్నారు. కోరారు. ఇటువంటి సాహసోపేతమైన బృహత్తరమైన కార్యక్రమాన్ని చేపట్టిన సీఎం కేసీఆర్‌కు రైతులు జీవితాంతం రుణపడి ఉంటారని అన్నారు. సమస్యలను ఏమైనా ఉంటే తన దృష్టికి తీసుకు రావాలని, చిన్న, చిన్న కారణాలతో పనులను నిర్లక్ష్యం చేయవద్దని పేర్కొన్నారు. నిర్దేశిత గడువులోగా ఎత్తిపోతల పథకాల పనులను పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. రాష్ట్రంలో అమలవుతున్న సంక్షేమ అభివృద్ధి పథకాలు బీజేపీ పాలిత రాష్ట్రాల్లో ఎక్కడా అమలు కావడం లేదని మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డి అన్నారు. బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్‌కు దమ్ముంటే బీజేపీ పాలిత రాష్ట్రాల్లో తెలంగాణ తరహాలో సంక్షేమ పథకాలు అమలు చేయించాలని సవాల్ విసిరారు. ఇటీవల కేంద్ర ప్రభుత్వం తాగునీటి సరఫరా, పరిశుభ్రత, పచ్చదనం, విద్యుత్ సరఫరా వంటి మొదలగు అంశాల ప్రాతిపదికన సర్వేచేపట్టి దేశవ్యాప్తంగా పది ఉత్తమ గ్రామాలను ఎంపిక చేసిందన్నారు. అందులో పదికి పది గ్రామాలు తెలంగాణాలోనే ఎంపిక య్యాయని గుర్తుచేశారు. దేశంలోనే నెంబర్ వన్ రాష్ట్రంగా తెలంగాణ ఉందని తెలిపారు.

# దేశాన్ని రెండువర్గాలుగా విభజిస్తున్న మోడీ



(మొదటి పేజీ తరువాయి) నిర్వహించిన ఓ బహిరంగ సభలో మాట్లాడుతూ.. భాజపాపై విమర్శలు గుప్పించారు. రెండు భిన్నమైన భావజాలాల మధ్య యుద్ధం జరుగుతోందని అన్నారు. మోదీ రెండు భారత దేశాలను తయారు చేయాలని అనుకుంటున్నారు. దళితులు, రైతులు, పేదలు, అణగారిన వర్గాలకు ఒక దేశాన్ని.. ఇద్దరు– ముగ్గురు పారిశ్రామికవేత్తల కోసం మరో దేశాన్ని ఏర్పాటు చేయాలనుకుంటున్నారు. కాంగ్రెస్ మాత్రం ఒకే భారత్‌ను కోరుకుంటోంది. అందరినీ కలుపుకొని ముందుకు వెళ్లాలనే కాంగ్రెస్ చెబుతుంది. అణచివేయడం, విభజించడం, చరిత్రను ఏమార్చేందుకు ప్రయత్నించడం, ఆదివాసీల సంస్కృతిని నాశనం చేయడమే భాజపా చేసే పని. మేం పేద ప్రజలకు అండగా ఉంటే.. వారు కొందరు పారిశ్రామికవేత్తల కోసమే పనిచేస్తున్నారని మండిపడ్డారు. యూపీఏ ప్రభుత్వం బలంగా తీర్చిదిద్దిన భారత ఆర్థిక వ్యవస్థను మోదీ ధ్వంసం చేస్తున్నారని రాహుల్ ధ్వజమెత్తారు. యూపీఏ పాలనలో చారిత్రక చట్టాలను తీసుకొచ్చి ఆదివాసీల అడవులు, నీటివనరులను సంరక్షించాం' అని చెప్పారు. ఈ సందర్భంగా రాజస్థాన్‌లో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వ పనితీరును మెచ్చుకున్నారు. రైతులు, దళితులు, ఆదివాసీలతో పాటు అన్ని వర్గాల ప్రజల సంక్షేమం కోసం అశోక్ గహ్లోత్ ప్రభుత్వం పనిచేస్తోందని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఆంగ్ల మాధ్యమం ప్రవేశపెట్టాలని రాష్ట్ర సర్కారు తీసుకున్న నిర్ణయాన్ని స్వాగతించారు.ఇదే సభలో మాట్లాడిన గహ్లోత్.. దేశంలో ఆందోళనకర పరిస్థితి ఉందని.. శాంతి భద్రతలు ఉంటేనే దేశం పురోగతి సాధిస్తుందని అన్నారు. 70 ఏళ్లుగా దేశాన్ని ఐక్యంగా ఉంచేందుకు కాంగ్రెస్ పనిచేస్తూ వచ్చిందని.. తమ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలన్నీ దేశానికి ప్రయోజనం కలిగేలా ఉంటాయని చెప్పారు. దేశ ఆర్థిక వ్యవస్థకు సంబంధించి ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పై రాహుల్ గాంధీ విమర్శలు గుప్పించారు. యూపీఏ ప్రభుత్వ హయాంలో ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేస్తే బీజేపీ దానిని పూర్తిగా బలహీనపరిచిందని అన్నారు.

# ప్రధాని మోడీ నేపాల్ పర్యటన



(మొదటి పేజీ తరువాయి) ఆ తర్వాత బోధి వృక్షానికి నీళ్లు పోశారు. ఆ తర్వాత బౌద్ధ సంస్కృతి, వారసత్వ కేంద్రం నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. బుద్ధ పూర్ణిమ సందర్భంగా నేపాల్ పర్యటనకు వెళ్లారు ప్రధాని నరేంద్ర మోదీ. బుద్ధుని జన్మస్థలమైన లుంబినిలోని చారిత్రక మాయాదేవి ఆలయాన్ని సందర్శించారు. నేపాల్ ప్రధాని షేర్ బహదూర్ దేవ్‌బాతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ విశిష్టతను మోదీకి వివరించారు నిర్వాహకులు. భారత్–నేపాల్ మధ్య స్నేహ బంధానికి సంకేతంగా దేవ్?బా ఆహ్వానం మేరకు మోదీ ఈ పర్యటనకు వెళ్లారు.

# జ్ఞానవాపిలో ముగిసిన సర్వే

(మొదటి పేజీ తరువాయి) మసీదు కాంపెక్స్‌లో చేపట్టిన వీడియోగ్రఫీ సర్వే సోమవారంనాడు పూర్తయింది. ఇక్కడున్న బావిలో శివలింగం బయటపడినట్టు హిందూ అడ్వకేట్లు ప్రకటించారు. శివలింగానికి రక్షణ కల్పించాలంటూ న్యాయవాది విష్ణు జైన్ నేరుగా సివిల్ కోర్టును ఆశ్రయించారు. దీంతో జిల్లా మేజిస్ట్రేట్‌కు కోర్టు తక్షణ ఆదేశాలు జారీ చేసింది. శివలింగం లభించిన ప్రాంతాన్ని వెంటనే సీల్ చేయాలని, విజిటర్ల ప్రవేశాన్ని నిషేధించాలని కోర్టు ఆదేశించింది. సీల్ చేసిన ప్రాంతానికి భద్రత కల్పించాలని వారణాసి డీఎం, పోలీస్ కమిషనర్, సీఆర్‌పీఎఫ్ కమాండంట్‌లకు ఆదేశాలిచ్చింది. జ్ఞాన్‌వాపి మసీదు–శృగార్ గౌరీ ప్రాంగణంలో చేపట్టిన వీడియోగ్రఫీ సర్వే ముగిసింది. ప్రార్థన స్థలంలోని మూడు గోపురాలు, నేలమాళిగలు, చెరువు తదితర ప్రదేశాలను వీడియో తీశారు. ఈ సందర్భంగా మసీదు చెరువులో శివలింగం కనిపించినట్లు పిటిషనర్ల తరఫు న్యాయవాది తెలిపారు. వారణాసిలోని జ్ఞాన్‌వాపి మసీదు–శృంగార్ గౌరీ ప్రాంగణంలో జరుగుతున్న వీడియోగ్రఫీ సర్వే ప్రశాంతంగా ముగిసింది. మసీదులో 3 రోజుల సర్వేకు వారణాసి సివిల్ జడ్జి కోర్టు ఆదేశించగా విచారణకు ఒక రోజు ముందే ఆ పక్రియ పూర్తయ్యింది. ప్రార్థన స్థలంలోని మూడు గోపురాలు, భూగర్భ నేలమాళిగలు, చెరువు తదితర ప్రదేశాలను సర్వే బృందం వీడియో తీసింది. ఈ సందర్భంగా మసీదులోని కొలనులో శివలింగం కనిపించినట్లు పిటిషనర్ల తరఫు న్యాయవాది తెలిపారు. దీనిపై ముగ్గురు కమిషన్ సభ్యులు తయారు చేసే నివేదికను.. అడ్వకేట్ కమిషనర్ మంగళవారం కోర్టులో సమర్పించనున్నట్లు ప్రభుత్వం న్యాయవాది ఒకరు తెలిపారు. మసీదు ప్రాంగణంలో శివలింగం ఉన్నట్టు సమాచారం బయటకు వచ్చిన నేపథ్యంలో సివిల్ కోర్టు కీలక ఆదేశాలు జారీ చేసింది. ఆ ప్రాంతంలోకి ఎవరినీ వెళ్లనివ్వకుండా సీల్ చేయాలని ఆదేశించింది. మసీదు వెలుపలి గోడపై ఉన్న హిందూ దేవతామూర్తులకు నిత్యం పూజలు చేసుకునేందుకు.. అనుమతి ఇవ్వాలని కోరుతూ ఐదుగురు మహిళలు వారణాసి కోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై స్పందించిన వారణాసి సివిల్ జడ్జి కోర్టు అక్కడ వీడియోగ్రఫీ సర్వేకు ఆదేశాలివ్వగా సోమవారం ఈ పక్రియ ముగిసింది. మ మసీదులో సర్వేను వ్యతిరేకిస్తూ దాఖలైన పిటిషన్‌ను సుప్రీంకోర్టు మంగళవారం విచారించనుంది.

# తెలంగాణ భూముల్లో కెమికల్ వ్యర్థాలు

(మొదటి పేజీ తరువాయి) పేరుకున్నాయన్నారు.నిజామాబాద్, కరీంనగర్, కామారెడ్డి, పెద్దపల్లి, సిరిసిల్ల, జగిత్యాల జిల్లాల్లో 90శాతం కన్నా ఎక్కువ భాస్వరం ఉన్నట్లు యూనివర్శిటీ అధికారులు వెల్లడించారు.

## బంగాళాఖాతంలో విస్తరించిన నైరుతిపవనాలు

(మొదటి పేజీ తరువాయి)ఇతర వాతావరణ పరిస్థితుల కారణంగా వేగంగా రుతుపవనాలు విస్తరిస్తున్నాయని, సాధారణ షెడ్యూల్ కంటే ఆరు రోజులు ముందుగానే రుతుపవనాలు ప్రారంభమయ్యాయని వాతావరణ శాఖ తెలిపింది. ప్రస్తుతం రుతుపవనాలు బలపడేందుకు సిద్ధంగా ఉన్నాయని పేర్కొన్నది. అండమాన్ నికోబార్ దీవులు, కేరళ, దక్షిణ కర్నాటక తీరంలో నాలుగు, ఐదు రోజుల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురుస్తాయని అధికారులు పేర్కొన్నారు. విదర్భ నుంచి కోస్తాంధ్ర జిల్లాల్లో కొనసాగుతున్న ఉష్ణగాలుల తీవ్రత కొనసాగుతున్నట్లు వివరించారు.

# ఘనంగా బుద్ధవనములో 2566 వ బుద్ధ జయంతి వేడుకలు



**నాగార్జునసాగర్, మే 16(అక్షర వెలుగు):** నాగార్జునసాగర్ లో తెలంగాణ టూరిజం అంతర్జాతీయ ప్రమాణాలతో ప్రతిష్టాత్మకంగా నిర్మించిన బుద్ధ వనములో సోమవారం నాడు గౌతమబుద్ధుని 2566 వ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బౌద్ధ గురువులు బౌద్ధ భిక్షువులతో బౌద్ధ సంప్రదాయబద్ధంగా వాయిద్యాలు చేసుకుంటూ బుద్ధవనం ప్రత్యేక అధికారి మల్లెపల్లి లక్ష్మయ్య ఆధ్వర్యంలో బుద్ధ చరిత వనంలోని బుద్ధుని పాదాల వద్ద పుష్పాంజలి ఘటించి బుద్ధ వందనాలు చేశారు. అనంతరం మహా స్తూపం అంతర్భాగంలోని సమావేశ మందిరంలో మైసూర్ నుండి వచ్చినటువంటి బౌద్ధ భిక్షువుల చే, మహాబోధి సొసైటీ ఆనంద బుద్ధ విహార బౌద్ధ భిక్షువుల (ప్రార్థనలు) నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘ పాల బంతే మాట్లాడుతూ బుద్ధుడు పుట్టినటువంటి నేపాల్లోని లుంబిని, బుద్ధునికి జ్ఞానోదయం అయిన బీహార్ రాష్ట్రంలోని బుద్ధ గయ, బుద్ధుని ధర్మ చక్ర పరివర్తన మొదటి ఉపన్యాసం ఇచ్చిన ఉత్తర ప్రదేశ్ రాష్ట్రంలోని సారనాథ్, బుద్ధుడు నిర్యాణం పొందిన కృషి నగర్ లాగా బుద్ధవనం ప్రాజెక్టు ఈ నాలుగింటిని సమ్మేళనం చేస్తూ భవిష్యత్తులో ప్రఖ్యాతి పొందుతుందని అన్నారు. మైసూరుకు చెందిన బౌద్ధ గురువు గేసే నగ్గ్ వాంగ్ మాట్లాడుతూ అంతర్జాతీయంగా బుద్ధవనం ప్రాజెక్టు ఎంతో ప్రత్యేకంగా రూపుదిద్దుకుందని బౌద్ధ అభిమానులను ఎంతగానో ఆకట్టుకుంటుందని అన్నారు .ఈ కార్యక్రమంలో హర్యానా అడిషనల్ చీఫ్ సెక్రటరీ రాజశేఖర్, ప్రముఖ ఎడిటర్ రామ చంద్రమూర్తి, బుద్ధవనం ఓ ఎస్ డి సుధన్ రెడ్డి, ఎస్సీ క్రాంతి బాబు, బౌద్ధ నిపుణుడు ఎక్సుర్ట్ కన్సల్టెంట్ ఈమని శివనాగిరెడ్డి ,బుద్ధవనం డిజైన్ ఇన్చార్జ్ శ్యామ్సుందర్ తదితరులు పాల్గొన్నారు.

## 2566 వ బుద్ధ జయంతి ఉత్సవంలో పాల్గొన్న మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కామెర్ల జానయ్య

**నాగార్జునసాగర్, మే 16(అక్షర వెలుగు):** గౌతమబుద్ధుని 2566 వ జన్మదిన వేడుకల సందర్భంగా లో సోమవారము నాగార్జున సాగర్ లోని బుద్ధ వనం లో నిర్వహించిన కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కామెర్ల జానయ్య పాల్గొని బుద్ధుని వద్ద ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ సందర్భంగా కామెర్ల జానయ్య మాట్లాడుతూ గౌతమ బుద్ధుడు తెలిపిన శాంతి అహింసా మార్గంలో ప్రతి ఒక్కరూ నడుచుకోవడం ద్వారా శాంతి సమాజం ఏర్పడుతుందని అన్నారు. అనంతరం బుద్ధ వనం లోని బుద్ధుని శిల్పాల సంపదను తిలకించారు.



# భారత్- నేపాల్ బంధం మానవాళికే ప్రయోజనకరం



- ప్రపంచం ఎదుర్కొంటున్న సవాళ్లకు ఇది ఓ సమాధానం
- ఇరుదేశాల సంబంధాలు ఎవరెస్ట్ అంత ఎత్తుకు ఎదగాలి
- నేపాల్ పర్యటనలో ప్రధాని మోడీ ఆశాభావం

**ఖాట్మండ్, మే 16(అక్షర వెలుగు):** ఒకరోజు పర్యటన కోసం నేపాల్ వెళ్లిన ప్రధానమంత్రి నరేంద్ర మోదీ.. ఆ దేశ ప్రధాని దేవ్‌బాతో ద్వైపాక్షిక చర్చలు జరిపారు. భారత్- నేపాల్ స్నేహం మొత్తం మానవాళికి ప్రయోజనకరంగా ఉంటుందని పేర్కొన్నారు. బుద్ధపూర్ణిమ సందర్భంగా లుంబినిలోని మాయాదేవి ఆలయాన్ని సందర్శించారు. భారత్- నేపాల్ స్నేహబంధం బలంగా మారడం మొత్తం మానవాళికే ప్రయోజనకరంగా ఉంటుందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పేర్కొన్నారు. ప్రస్తుతం ప్రపంచం ఎదుర్కొంటున్న సవాళ్ల నేపథ్యంలో ఇరుదేశాల బంధం చాలా కీలకమని అన్నారు. బుద్ధుడి పట్ల ఆరాధాన ఇరుదేశాల ప్రజలను అనుసంధానించి ఒకే కుటుంబంగా మారుస్తోందని పేర్కొన్నారు. 'బుద్ధుడు జన్మించిన నేలపై ఉన్న శక్తి ఉత్తేజకరంగా ఉంది. ఇది విభిన్న అనుభూతిని ఇస్తోంది' అని అన్నారు. 2014లో లుంబినిలో నాటేందుకు తాను పంపించిన మహాబోధి మొక్క.. ఇప్పుడు చెట్టుగా మారిందని మోదీ పేర్కొన్నారు. చెట్టుకు నీరు పోస్తూ.. బుద్ధుడు రాజకీయ సరిహద్దులకు అతీతుడు. బుద్ధుడు అందరివాడు. రాముడికి సైతం నేపాల్‌తో బంధం ఉంది. నేపాల్ లేనిదే రాముడు అసంపూర్ణం. బుద్ధుడే మనల్ని కలుపుతున్నాడు. ఒకే కుటుంబంగా మార్చుతున్నాడు. ఈ నేపథ్యంలో.. ఇరుదేశాల సంబంధాలను నేపాల్‌లోని ఎత్తైన పర్వతాల స్థాయికి చేర్చాలి. పండగలు, సంస్కృతులు, కుటుంబ సంబంధాలు.. ఇలా ఇరుదేశాల మధ్య వేల సంవత్సరాలుగా బంధం కొనసాగుతోంది. వీటిని మనం శాస్త్ర, సాంకేతిక, మౌలిక సదుపాయాల రంగాలకు విస్తరించాలని నరేంద్ర మోదీ అన్నారు. ముందుగా బుద్ధ పూర్ణిమ సందర్భంగా లుంబినిలోని మాయాదేవీ ఆలయాన్ని సందర్శించారు. నేపాల్ ప్రధాని షేర్ బహదూర్ దేవ్‌బాతో కలిసి పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ విశిష్టతను మోదీకి వివరించారు నిర్వాహకులు. అనంతరం మోదీ గౌరవార్థం విందు ఏర్పాటు చేశారు. ఇదిలావుంటే గౌతమబుద్ధుని జన్మస్థలమైన లుంబినిలోని ప్రఖ్యాత మాయాదేవి ఆలయంలో ప్రత్యేక పూజలు చేయడం ద్వారా మోదీ నేపాల్ పర్యటన ప్రారంభమైనట్టు పీఎంఓ కార్యాలయం ఒక ట్వీట్‌లో తెలిపింది. నేపాల్‌లో అడుగుపెట్టగానే మోదీ ఓ ట్వీట్‌లో తన సంతోషాన్ని వ్యక్తం చేశారు. బుద్ధ పౌర్ణమి పర్వదినాన నేపాల్ ప్రజలతో కలిసి ఉండటం చాలా సంతోషంగా ఉందని, లుంబినిలో జరిగే కార్యక్రమంలో పాల్గొనేందుకు ఎంతో ఆసక్తితో ఉన్నానని తెలిపారు.

## ఫీల్డ్ అసిస్టెంట్లను తిరిగి విధుల్లోకి తీసుకుంటామన్న ముఖ్యమంత్రి హామీని వెంటనే అమలు చేయాలని ఆమ్ ఆద్మీ పార్టీ నేత ఇందిరాశోభన్ డిమాండ్



**ఢిల్లీ, మే 16 (అక్షర వెలుగు):** ఫీల్డ్ అసిస్టెంట్లను తిరిగి విధుల్లోకి తీసుకుంటామన్న ముఖ్యమంత్రి హామీని వెంటనే అమలు చేయాలని ఆమ్ ఆద్మీ పార్టీ నేత ఇందిరాశోభన్ డిమాండ్ చేశారు. అసెంబ్లీ సాక్షిగా సీఎం కేసీఆర్ ప్రకటన చేసి రెండు నెలలు దాటినా ప్రభుత్వంలో ఎలాంటి చలనం లేదని వాపోయారు. సోమవారం ఉదయం ఆమె ఢిల్లీలో మీడియాతో మాట్లాడారు. రెండేళ్లుగా ఉద్యోగాలు లేక రోడ్డునపడ్డ 7,651 మంది ఫీల్డ్ అసిస్టెంట్లను విధుల్లోకి తీసుకుంటామని చెప్పి ఆశలు రేపిన ప్రభుత్వం, ఆచరణలో వారి ఆనందంపై నీళ్లు చల్లిందని అన్నారు. రెండు నెలలుగా ఎప్పుడెప్పుడని ఎదురు చూస్తున్న ఫీల్డ్ అసిస్టెంట్లను విధుల్లోకి తీసుకోకుండా తాత్సారం చేయడంలో ప్రభుత్వ ఉద్దేశం ఏమిటని ప్రశ్నించారు. ప్రస్తుతం ఉపాధి హామీ పనులను పర్యవేక్షిస్తున్న పంచాయతీ కార్యదర్శులపై పని భారం పెరిగిపోయిందని అన్నారు. ఉపాధి హామీ పనులపై కార్యదర్శులకు పూర్తి స్థాయి అవగాహన లేకపోవడంతో రికార్డులు, ఆన్‌లైన్ చేయడానికి ఇబ్బందులు పడుతున్న విషయాన్ని గుర్తు చేశారు. ఇలాంటి పరిస్థితుల్లో క్షేత్రస్థాయి పనుల్లో ఎంతో అనుభవం ఉన్న ఉపాధి హామీ ఉద్యోగులను తక్షణమే విధుల్లోకి తీసుకోకుండా ప్రభుత్వం మీనమేషాలు లెక్కస్తోందని ఆరోపించారు. దీని వల్ల అవినీతి పెరగడం, పని సామర్ధ్యం తగ్గిపోవడంతోపాటు ఉపాధి కూలీల చెల్లింపుల్లోనూ ఆలస్యం జరుగుతుందని అన్నారు. రెండు నెలలైనా సీఎం హామీ అమలుకాకపోవడంతో ఫీల్డ్ అసిస్టెంట్లలో మళ్లీ ఆందోళన మొదలైందని చెప్పారు. ఉద్యోగాల నుంచి తొలగించారన్న మానసిక క్షోభతో గతంలో 60 మంది ఫీల్డ్ అసిస్టెంట్లు బలవన్మరణాలకు పాల్పడిన విషయాన్ని గుర్తు చేశారు. అలాంటి సమయంలో ఫీల్డ్ అసిస్టెంట్లకు ఆమ్ ఆద్మీ పార్టీ అండగా నిలిచిందని అన్నారు. వారిని తిరిగి ఉద్యోగాల్లోకి తీసుకోవాలంటూ ఒకవైపు పాదయాత్ర, మరోవైపు న్యాయ పోరాటం చేసిన విషయాన్ని ఆమె ఈ సందర్భంగా గుర్తు చేశారు. కేంద్ర గ్రామీణాభివృద్ధి మంత్రిత్వశాఖ కార్యదర్శి నాగేంద్ర నాథ్ సిన్హాను కలిసిన తర్వాతే రాష్ట్ర ప్రభుత్వంలో కదలిక వచ్చిందని, ఇప్పటికైనా ముఖ్యమంత్రి ఇచ్చిన హామీకి కట్టుబడి వెంటనే అమలు చేయాలన్నారు. ఆర్థికంగా చితికిపోయి కుటుంబ పోషణ భారంతో కుంగిపోతున్న ఫీల్డ్ అసిస్టెంట్లను మానవతా దృక్పథంతో తక్షణమే వారిని విధుల్లోకి తీసుకుంటూ జీవో జారీ చేయాలని ఆప్ నేత ఇందిరాశోభన్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## చెట్టుపై నుంచి పడి గీతకార్మికుడు మృతి

**సిద్దిపేట, మే 16(అక్షర వెలుగు):** సిద్దిపేట జిల్లాలో విషాదం చోటు చేసుకుంది. చేర్యాల మండలంలోని వీరన్నపేటకు చెందిన ఆరెళ్ల రవి(40) అనే గీత కార్మికుడు తాటి చెట్టు పై నుంచి పడి మృతి చెందాడు. గ్రామస్తులు తెలిపిన వివరాల మేరకు.. రోజువారీ పనిలో భాగంగా.. తాటి చెట్టు ఎక్కి కల్లు గీస్తున్న సమయంలో ప్రమాదవశాత్తు సోమవారం రవి కిందపడి అక్కడికక్కడే మృతి చెందినట్లు తెలిపారు. మృతుని కుటుంబాన్ని ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకోవాలని తెలంగాణ కల్లు గీత కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి బండకింది అరుణ్‌కుమార్, గౌడ సంఘం నాయకులు కోరారు. కాగా, ఎక్సైజ్ పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని మృతుని కుటుంబ సభ్యుల నుంచి వివరాలు సేకరించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నారు. మృతునికి భార్య జ్యోతి, కుతూరు, కుమారుడు ఉన్నారు.

## అపహరణకు గురైన పసికందు జాడ లభ్యం

(మొదటి పేజి తరువాయి) వరంగల్‌లో పసికందును గుర్తించారు. అనుమానాస్పదంగా ఉన్న వారి వద్ద శిశువును గుర్తించారు. కరీంనగర్ పట్టణంలోని శాంతినగర్ చెందిన లావణ్య గత నాలుగు రోజులుగా వేములవాడ రాజన్న ఆలయం మెట్ల మీద ఇద్దరు కుమారులతో కలిసి ఒంటరిగా ఉంటుంది. కుటుంబ కలహాలతో లావణ్యను భర్త వదిలి వెళ్లిపోయాడు. దీంతో అదే అలుసుగా భావించిన కొందరు దుండగులు ఈ ఘాతుకానికి పాల్పడ్డారు. లావణ్యకు దుండగులు మద్యం తాగించి, వేకువ జామున 28 రోజుల వయస్సున్న శిశువును అపహరించారు. దీంతో బాధితులు పోలీసులకు ఫిర్యాదు చేసింది. కేసు నమోదు చేసిన పోలీసులు సీసీటీవీ ఫుటేజ్ ఆధారంగా నిందితులను పట్టుకునేందుకు రెండు బృందాలుగా ఏర్పడి గాలింపు చేపట్టారు. వరంగల్ వరంగల్ రైల్వేస్టేషన్‌లో ఇద్దరి నుంచి శిశువును గుర్తించి, నిందితులను అదుపులోకి తీసుకున్నారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉన్నది..

## సమీకృత కలెక్టరేట్‌లో అన్ని హంగులు

(మొదటి పేజి తరువాయి) అధికారులను ఆదేశించారు. సోమవారం నిర్మల్ జిల్లా నూతన సమీకృత కలెక్టరేట్ సముదాయ భవన నిర్మాణ పనులు జరుగుతున్న తీరును మంత్రి పరిశీలించారు. పనుల పురోగతి ఏ దశలో ఉన్నాయనేదానిపై అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఐడీఓసీ భవన నిర్మాణంలో భాగంగా ఉద్యాన పనులను, అప్రోచ్ రోడ్, కాంపౌండ్ వాల్, ఆర్చి పనులు వేగవంతం చేయాలని ఆదేశించారు. కార్యాలయంలో ఉద్యోగులకు, ఆయా పనుల నిమిత్తం వచ్చే ప్రజలకు ఇబ్బందులు కలగకుండా అవసరమైన సౌకర్యాలన్నీ కల్పించాలన్నారు. తాగునీటి వసతి, టాయిలెట్స్ తదితర వసతులన్నీ కల్పించాలని ఆయన సూచించారు. కలెక్టరేట్ ఆవరణలో పచ్చదనం కోసం మొక్కలు నాటాలన్నారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ..ఆగస్టు 15 లోగా పనులన్నీ పూర్తి చేయాలని అధికారులకు లక్ష్యాన్ని నిర్దేశిరచామన్నారు. సీఎం కేసీఆర్ చేతుల మీదుగా ఐడీఓసీ భవనాన్ని ప్రారంభించనున్నట్లు మంత్రి తెలిపారు. అప్రోచ్ రోడ్, ఇతర సుందరీకరణ పనులు పూర్తయితే నిర్మల్ పట్టణానికి దీని వల్ల అదనపు హంగులు వస్తాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రోడ్లు భవనాల శాఖ ఇంజినీర్ ఇన్ చీఫ్ గణపతి రెడ్డి, కలెక్టర్ ముషారఫ్ ఫారూఖీ అలీ, తదితరులు పాల్గొన్నారు.

# జీరో అడ్మిషన్ల కాలేజీలకు గండం



## మూసివేస్తున్న ఉన్నత విద్యామండలి

హైదరాబాద్,మే16(ఆర్ఎన్ఎ): రాష్ట్రంలో జీరో అడ్మిషన్లు అవుతున్న కాలేజీలను ఉన్నత విద్యామండలి అధికారులు మూసివేస్తున్నారు. రాష్ట్రవ్యాప్తంగా దాదాపు 250 ప్రైవేట్ డిగ్రీ కాలేజీల మూసివేతకు రంగం సిద్ధం చేశారు. 20 నుంచి 50 వరకు ప్రభుత్వ డిగ్రీ కాలేజీలను కూడా మూసివేసేందుకు సిద్ధమవు తున్నారు. సగానికిపైగా గవర్నమెంట్ డిగ్రీ కాలేజీల్లో సౌకర్యాలే లేవు. కేవలం రూసా నిధుల మీద ఆధారపడి కాలేజీలు నడుస్తున్నాయంటున్నారు లెక్చరర్లు. డిగ్రీ కాలేజీలకు ప్రభుత్వం బడ్జెట్ కేటాయించడం లేదంటున్నారు. ప్రభుత్వ డిగ్రీ కాలేజీల్లో అధ్యాపకుల కొరత తీవ్రంగా ఉందన్నారు. 4వేల మంది రెగ్యులర్ లెక్చరర్లకు గాను 1250 మందే ఉన్నారని చెబుతున్నారు. ప్రభుత్వ డిగ్రీ కాలేజీలను మూసివేస్తే ఊరుకోబోమని డిగ్రీ లెక్చరర్స్ అసోసియేషన్ నేతలు హెచ్చరిస్తున్నారు. జీరో అడ్మిషన్లు ఉన్న కోర్సులు, కాలేజీలను రద్దు చేయాలని నిర్ణయం తీసుకున్నట్లు ఉన్నత విద్యామండలి చైర్మన్ లింబాద్రి తెలిపారు.

## పేదలు సంతోషంగా ఉండాలన్నదే కెసిఆర్ ఆకాంక్ష

(మొదటి పేజి తరువాయి) సౌకర్యాలతో కూడిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను నిర్మించినట్లు చెప్పారు. సనత్ నగర్ నియోజక వర్గం పరిధిలోని బన్సీలాల్ పేట డివిజన్ లో డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను పంపిణీ చేసిన సందర్భంగా ఆయన మాట్లాడారు. ఇండ్ల నిర్మాణం చేపట్టే ముందు కొంతమందికి అనుమానాలు ఉండేవని, అద్భుతమైన ఇండ్లను నిర్మించి అనుమానాలను పటా పంచలు చేసినట్లు తెలిపారు. ఈ బస్తీలో ఎంతో కాలం నుండి నివసిస్తున్న అర్హులైన వారిని బస్తీ ప్రజల సమక్షంలో బహిరంగంగా గుర్తించి వారందరికీ ఇండ్లను ఇస్తామని మంత్రి శ్రీనివాస్ యాదవ్ స్పష్టం చేశారు. ఎవరో ఏదో చెబితే వారి మాటలు నమ్మి డబ్బులిచ్చి నష్టపోవద్దని ఆయన హెచ్చరించారు. కాలనీ ప్రజల కోసం ఒక బస్తీ దవాఖాన, ఒక అంగన్ వాడి కేంద్రాన్ని ఏర్పాటు చేయనున్నట్లు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో పలువురు ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## పేదల అభివృద్ధి లక్ష్యంగా కార్యక్రమాలు

(మొదటి పేజి తరువాయి) అయిందన్నారు.సోమవారం కరీంనగర్ రూరల్ మండలం మొగ్దుంపూర్ గ్రామంలో డబుల్ బెడ్ రూమ్ పథకం కింద నిర్మించిన ఇండ్లకు సంబంధించిన పట్టాలను లబ్దిదారులకు మంత్రి అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. పేదల అభివృద్ధి లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల నిర్మాణంతో పేదల కల సాకారం అయిందన్నారు. దేశానికి స్వతంత్రం వచ్చి డెబ్బై నాలుగు సంవత్సరాలు పూర్తయినప్పటికీ ఏ ముఖ్యమంత్రి, ప్రధానమంత్రికి పేదలకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు కట్టించి ఇవ్వాలన్న ఆలోచన రాలేదన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత కేసీఆర్ నాయకత్వంలో నిరుపేదల అభ్యున్నతే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. భారీగా రాష్ట్రంలో అభివృద్ధి పనులు చేపడుతున్నామన్నారు. మగ్దుంపూర్ గ్రామంలో 52 మందికి గాను 40 మందికి ఇండ్లను అందజేశామని, మిగిలిన 12 మందికి త్వరలోనే పట్టాలు ఇస్తామన్నారు. అనంతరం డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను ప్రారంభించి లబ్దిదారులకు అందజేశారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత కేసిఆర్ నాయకత్వంలో నిరుపేదల అభ్యున్నతే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. రైతు బంధు, రైతు బీమా, సాగుకు 24 గంటల ఉచిత కరెంటు, దళిత బంధు లాంటి పథకాలు దేశంలోని ఏ రాష్ట్రంలో నైనా అమలు అవుతున్నాయా అన్నారు. కాలేశ్వరం ప్రాజెక్టు నీటి ద్వారా మండుటెండలో సైతం మత్తడి జరుగుతోందన్నారు. నిరుపేద ఆడబిడ్డల పెళ్లిళ్లకు కల్యాణ లక్ష్మి షాదీ ముబారక్ పథకం ద్వారా లక్ష 116 రూపాయలను ప్రభుత్వమే అందజేస్తుంది అన్నారు. ప్రభుత్వ ఆస్పత్రుల్లో ప్రసవించిన గర్భిణీలకు కెసిఆర్ కిట్ అందజేయడం జరుగుతుందన్నారు. జ్యోతిబా పూలే గురుకులాల్లో మెరుగైన విద్యాబోధన జగడం జరుగుతుందన్నారు.దశలవారీగా రాష్ట్రంలో అభివృద్ధి పనులు చేపట్టడం జరుగుతుందన్నారు. మగ్దుంపూర్ గ్రామంలో 52 మందికి గాను 40 మందికి ఇండ్లను అందజేశామని, మిగిలిన 12 మందికి త్వరలోనే పట్టాలు అందజేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ లాల్, ఎంపీపీ తిప్పర్తి లక్ష్మయ్య, జడ్పిటిసి, ఎంపీటీసీ దేవనపల్లి పుష్ప అంజిరెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ ఆనందరావు, శ్రీనివాస్ సంపత్, జక్కన్న నరసయ్య తహసీల్దార్ వెంకట్ రెడ్డి, బండ తిరుపతి టిఆర్ఎస్ నాయకులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రత్యామ్నాయ పంటలకు ప్రోత్సాహం

(మొదటి పేజి తరువాయి) వ్యవసాయ శాఖ మంత్రి నిరంజన్ రెడ్డి సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం స్థానిక మంత్రి క్యాంపు కార్యాలయంలో జిల్లా కలెక్టర్ టి.వినయ్ కృష్ణా రెడ్డితో కలసి ప్రత్యామ్నాయ పంట సాగు విధానంపై సమీక్షించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యామ్నాయ పంట సాగుకు అధిక ప్రాధాన్యత ఇస్తుందని ఆదిశగా అధికారులు నిరంతరం ప్రత్యేక కృషిచేయాలని సూచించారు. జిల్లాలో పెరుగిన నీటి వనరులు ఆధారంగా ఈ వనాకాలంలో రైతులు ప్రత్యామ్నాయ పంటల సాగు చేసేలా వ్యవసాయ, ఉద్యాన శాఖ అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. ఇప్పటికే జిల్లాలో 561 ఎకరాలలో ఉద్యాన పంటలు రైతులు సాగు చేస్తున్నారని రాబోవు సంవత్సరాలలో రైతులు మరింత ఉద్యాన సాగు చేసేలా కృషి చేయాలని అన్నారు. ముఖ్యనీగా పంటల సాగు విధానంపై అన్ని క్లస్టర్లలో ఉన్న రైతు వేదికల ద్వారా వ్యవసాయ, ఉద్యాన అధికారులు అవగాహన కల్పించాలని ఆదేశించారు. ఙల్లాలో వేరుశెనగ, కందులు, అరటి, నిమ్మజాతి అలాగే టిష్యు కల్చర్ సాగును ఎక్కువగా పెంచాలని అధికారులను ఆదేశించారు. జిల్లాలోని పంట సాగుకు ఉత్సాహం చూపే రైతులను మహారాష్ట్ర లోని జలగావ్ సందర్శన టూర్ తీసుకొని వెళ్లాలని సూచించారు. అనంతరం జిల్లా కలెక్టర్‌తో కలసి పంట సాగు పై క్లస్టర్ వారీగా సమీక్షించారు. సమావేశంలో డి.ఏ. ఓ రామారావు నాయక్, డి.హెచ్.యస్. శ్రీధర్ గౌడ్, ఏ. డి.ఎ, ఏ. ఓ లు తదితరులు పాల్గొన్నారు.

## ఐటిలో మనకు పోటీ సింగపూర్

(మొదటి పేజి తరువాయి) మంత్రి జగదీశ్ రెడ్డితో కలిసి ప్రారంభించారు. భాగ్యగనరంలో కొవిడ్ వల్ల హైబ్రిడ్ విధానంలో పనిచేస్తున్నా.. ఫలితాలు మాత్రం ఎక్కడా తగ్గట్లేదని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి కేటీఆర్ అన్నారు. ఐటీ కార్యకలాపాలు హైదరాబాద్‌కే పరిమితం కాదని.. టైర్-2 సిటీలో కూడా ఐటీ కంపెనీలు ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. రాయదుర్గంలోని మైహోం ట్విట్జాలో కొలియర్స్, ష్యూరి సంస్థల కార్యాలయాలను రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి జగదీశ్ రెడ్డితో కలిసి ప్రారంభించారు.

## నాగోల్ బ్లూ ఫ్యాబ్ స్విమ్మింగ్ పూల్ మూసివేత

(మొదటి పేజి తరువాయి) డిమాండ్ చేశారు. మనోజ్ మృతి ఘటనపై దర్యాప్తు చేస్తున్న పోలీసులు ఇప్పటికే స్విమ్మింగ్ ఫుల్ నిర్వాహకుడు అశోక్‌ను అరెస్ట్ చేశారు. తమ బాబు మృతికి కారణమైన స్విమ్మింగ్ ఫుల్ నిర్వాహకులను కఠినంగా శిక్షించాలని మనోజ్ తల్లిదండ్రులు స్విమ్మింగ్ ఫుల్ ముందు టెంట్ వేసి ఆందోళనకు దిగారు. 24 గంటలు గడుస్తున్న స్విమ్మింగ్ ఫుల్ యజమాన్యం, అధికారులు స్పందించకపోవడం ఏమిటని వారు ప్రశ్నిస్తున్నారు. టెంట్ తొలగించాలని చైతన్యపురి సబ్ ఇన్‌స్పెక్టర్ చెప్పడంతో మనోజ్ తల్లిదండ్రులు, పోలీసులకు మధ్య వాగ్వాదం జరిగింది. పోలీసులు లంచం తీసుకుని స్విమ్మింగ్ ఫుల్ యాజమాన్యం వైపు మాట్లాడుతున్నారని బాధితులు ఆరోపిస్తున్నారు. అధికారులు వచ్చే వరకు ఇక్కడి నుండి వెళ్లేది లేదన్నారు. మృతికి కారణమైన వారిపై చట్టం ప్రకారం చర్యలు తీసుకుంటామని సబ్ ఇన్‌స్పెక్టర్ చెప్పారు. ఆదివారం మనోజ్ ఫూల్‌లో పడి దుర్మరణంచెందాడు. ఈ ఘటనతో బ్లూ ఫ్యాబ్ స్విమ్మింగ్ ఫూల్‌ను జిహెచ్ఎంసి అధికారులు సీజ్ చేశారు. మనోజ్ మృతిపై బాలుడి తల్లిదండ్రులు స్విమ్మింగ్ ఫూల్ ముందు ఆందోళనకు దిగడంతో స్విమ్మింగ్ ఫూల్ యజమానిని ఇప్పటికే అదుపులోకి తీసుకున్నామని ఎల్బీనగర్ ఏసిపి శ్రీధర్ రెడ్డి తెలిపారు. స్విమ్మింగ్ ఫూల్‌కు అనుమతులు ఉన్నాయో, లేదో అధికారులు చెప్పాలని పేర్కొన్నారు. స్విమ్మింగ్ ఫుల్‌కు చేరుకున్న అధికారులు స్విమ్మింగ్ ఫుల్‌కు ఎలాంటి అనుమతులు లేవని తేల్చారు. దీంతో స్విమ్మింగ్ ఫుల్‌ను సీజ్ చేశారు.

## కోర్టులో లొంగిపోయిన క్యాషియర్

(మొదటి పేజి తరువాయి) క్యాషియర్ ప్రవీణ్ ఇవాళ హయత్ నగర్ కోర్టులో లొంగిపోయాడు. ఈనెల 10న బ్యాంక్ ఆఫ్ బరోడా సాహెబ్ నగర్ బ్రాంచ్ లో 22 లక్షల 53 వేలతో క్యాషియర్ ప్రవీణ్ పరారైనట్లు మేనేజర్ వినయ్ కుమార్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశారు పోలీసులు. ఈ కేసు విచారణ చేపట్టిన పోలీసులు ప్రవీణ్ కోసం గాలిస్తుండగా..అతడు పోలీసులకు దొరకకుండా కోర్టులో లొంగిపోయాడు. దీంతో కోర్టు అతడికి ఈ నెల 30 వరకు రిమాండ్ విధించింది. అయితే బ్యాంక్ ఆఫ్ బరోడాలో చాలా అవకతవకలు ఉన్నాయని క్యాషియర్ ప్రవీణ్ ఆరోపించాడు. తాను ఎలాంటి మోసానికి పాల్పడలేదని..బ్యాంకులో ఉన్న లోపాలను కప్పిపుచ్చుకునేందుకే తనను దోషిగా చిత్రీకరిస్తున్నారని ఆరోపించాడు. అతి త్వరలో బ్యాంక్ మోసాలను బయట పెడతానని చెప్పుకొచ్చాడు. అంతర్జాతీయ స్థాయిలో బ్యాంక్ ఆఫ్ బరోడాలో కుంభకోణాలు జరుగుతున్నాయని..త్వరలోనే పూర్తి ఆధారాలతో నిరూపిస్తానని చెప్పాడు.

## అకాల వర్షంతో అన్నదాత కుదేలు



(మొదటి పేజి తరువాయి) అక్కడక్కడ కురిసే అవకాశం ఉందని వాతావరణశాఖ ప్రకటించింది. మరో రెండు రోజులు ద్రోణి ప్రభావం కొనసాగే అవకాశం ఉందని వాతావరణ శాఖ అంచనా వేసింది. అలాగే ఎండల తీవ్రత తగ్గిపోయి. సాధారణ ఉష్ణోగ్రతలు నమోదవుతాయని, మధ్యాహ్నం నుండి ఆకాశంలో మబ్బులు కమ్ముకుంటాయని తెలిపింది. ద్రోణి ప్రభావంతో సోమవారం ఉదయం వరకు రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో తేలికపాటి నుంచి ఓ మోస్తరు వర్షాలు కురిశాయి. కామారెడ్డి, మెదక్, నిజామాబాద్ లోని పలు ప్రాంతాల్లో భారీ వర్షం కురిసింది. నిర్మల్, కామారెడ్డి, రాజన్న సిరిసిల్ల, జగిత్యాల, నిజామాబాద్ లోని పలు ప్రాంతాల్లో మోస్తరు వర్షం కురిసింది. హైదరాబాద్ నగరంలోని కొన్ని ప్రాంతాల్లో తెల్లవారుజాము నుంచి ఈదురు గాలులతో తేలికపాటి వర్షాలు, తేలికపాటి జల్లులు కురిశాయి. కుబ్దుల్లా పూర్ లో 3.6 సెంటిమీటరేజ్ మోస్తరు వర్షం నమోదయింది.

# మాల్‌లో బాంబు పెట్టామంటూ ఫేక్ కాల్

**కరీంనగర్, మే 16(అక్షర వెలుగు):** కరీంనగర్ జిల్లా కేంద్రంలోని మాంగళ్య షాపింగ్ మాల్ బాంబు పెట్టామనే ఫేక్ ఫోన్ కాల్ కలకలం రేపింది. సోమవారం మధ్యాహ్నం షాపింగ్ మాల్ నిర్వాహకులకు గుర్తు తెలియని వ్యక్తులు అన్నోన్ నంబర్‌తో ఫోన్ చేసి మీ షాపింగ్ మాల్‌లో బాంబు పెట్టామని, ఐదు నిమిషాల్లో పేలి పోతుందని బెదిరించారు. దీంతో కంగారు పడిన నిర్వాహకులు షాపింగ్ మాల్ స్పీకర్లలో అనౌన్స్ చేశారు. దీంతో నిత్యం కష్టమర్లతో కిటకిటలాడే షాపింగ్ మాల్‌లో ఒక్కసారిగా అలజడి రేగింది. కష్టమర్లు కంగారుగా మాల్ బయటకు పరుగులు తీశారు. అప్పటికే సమాచారం అందుకున్న పోలీసులు బాంబు స్క్వాడ్ తో షాపింగ్ మాల్‌కు చేరుకుని అనువనువును గాలించారు. బాంబు ఆనవాళ్లు కనిపించక పోవడంతో ఇదంతా ఫేక్ అని తేల్చారు. దీంతో నిర్వాహకులు ఊపిరి పీల్చుకున్నారు.




# చలన చిత్రం

## సర్కారు వారిపాట కోసం ముసుగేసుకుని వెళ్లిన సాయిపల్లవి



మహేశ్‌బాబు ఇటీవల నటించిన సినిమా సర్కారువారి పాట. ఈ మూవీలో ఫుల్ ఎనర్జిటిక్‌గా కనిపించాడు. ఈ సినిమా చూసేందుకు నేచురల్ బ్యూటీ సాయిపల్లవి ముసుగేసుకుని థియేటర్‌కు వెళ్లింది. పీవీఆర్ ఆర్‌కే సినీప్లెక్స్‌లో మహేశ్ మూవీ చూసి ఎంజాయ్ చేసింది. ఈ క్రమంలో తననెవరూ గుర్తుపట్టకుండా స్కార్ఫ్‌తో తన ముఖాన్ని కప్పుకుంది. సినిమా అయిపోయిన తర్వాత కూడా ముఖానికి మాస్క్ ధరించి ఎవరికీ కనబడకుండా జాగ్రత్తపడుతూ ఫోన్‌లో సంభాషిస్తూ వడివడిగా నడుచుకుంటూ థియేటర్ నుంచి బయటకు వచ్చేసింది. ప్రస్తుతం ఈ వీడియో సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. ఇది చూసిన ఫ్యాన్స్ ఆమె సింప్లిసిటీకి ముచ్చటపడుతుంటే మరికొందరు మాత్రం హీరోయిన్‌కు కాస్త ప్రైవసీ ఇవ్వొచ్చుగా అని అసహనం వ్యక్తం చేస్తున్నారు.

## చిన్ననాటి జ్ఞాపకాలు గుర్తుకొస్తున్నాయి

### ఇన్‌స్టాలో పోస్ట్ చేసిన రష్మిక



నేషనల్ క్రష్‌గా గుర్తింపు పొందిన రష్మిక మందన్నా తన వ్యక్తిగత విషయాల గురించి అరుదుగా మాట్లాడుతుంటారు. సోషల్ మీడియా మాధ్యమాల్లో వృత్తిపరమైన విషయాల గురించే ఆమె ప్రస్తావిస్తుంటారు. 'నటిగా పరిచయం కాకముందు నా లైఫ్ ఇలా ఉండేది' అంటూ ఇన్‌స్టాగ్రామ్‌లో ఆసక్తికర పోస్ట్ చేశారు. వరుస చిత్రాలతో బిజీగా ఉన్న ఆమె చిన్ననాటి స్నేహితురాలి పెళ్లి వేడుకలో సరదాగా గడిపారు. అక్కడి విషయాలతోపాటు పలు వ్యక్తిగత విషయాల గురించి చెప్పుకొచ్చారు. స్నేహితురాలి పెళ్లిలో తన లేడీ గ్యాంగ్‌తో కలిసి సందడి చేశారు. ప్రస్తుతం ఈ ఫొటోలు నెట్టింట వైరల్ అవుతున్నాయి. నా బెస్ట్ ఫ్రెండ్. తన పెళ్లి సందర్భంగా పాత స్నేహితులు అందరినీ కలిశాను. ఈ రోజు తర్వాత ఆమెతో నేను ఫొటోలు దిగలేను. అందుకే మిస్ అవ్వాలనుకోలేదు. తెల్లవారుజామున 4గంటలకే పెళ్లికి బయలు దేరా లట్ మిస్ కావడం, మరో లట్ కూడా 4, 5 సార్లు డిలే కావడంతో ఆ పెళ్లికి హాజరు కాలేనేమో అనుకున్నా: దేవుడి దయవల్ల నేను కూడా పెళ్లిలో భాగమయ్యా. చిన్నప్పటి నుంచి ఈ గ్యాంగ్‌తోనే పెరిగా. 17 ఏళ్ల అనుబంధం మాది. కాలం మారుతున్నా వీళ్లల్లో ఏమాత్రం మార్పు రాలేదు. నన్ను ఎంతో బాగా చూసుకున్నారు. వీళ్లంతా నా వాళ్లు అని మరోసారి నిరూపించారు. చాలాకాలం తర్వాత ఇలా వీరిని కలవడం ఎంతో ఆనందంగా ఉంది. నా వ్యక్తిగత జీవితానికి సంబంధించిన ఓ విషయాన్ని అభిమానులతో చెప్పాలనుకుంటున్నా: రష్మిక అనే అమ్మాయి నటిగా ప్రపంచానికి పరిచయం కాకముందు ఇలా ఉండేది. ఇప్పటికీ ఆమెలో ఎలాంటి మార్పు రాలేదని రష్మిక మందన్నా ఇన్‌స్టాలో రాసుకొచ్చారు.

## పుష్ప-2 పై భారీ బిజినెస్ అంచనాలు



అల్లు అర్జున్ ను స్టైలిష్‌స్టార్ స్థాయి నుంచి ఐకాన్‌స్టార్ గా మార్చిన చిత్రం 'పుష్ప ది రైజ్' చిత్రం సెకండ్ పార్ట్‌పై అప్పుడే భారీఅంచనాలు పెరిగాయి. సుకుమార్ దర్శకత్వంలో రూపొందిన ఈ సినిమాకి జాతీయ స్థాయిలో విపరీతమైన క్రేజ్ వచ్చింది. విడుదలైన అన్ని భాషల్లోనూ కళ్ళు చెదిరే రీతిలో కలెక్షన్స్ సాధించి.. బన్నీ స్థాయిని మరింత పెంచింది. ఈ సినిమాతో బన్నీ పాన్ ఇండియా స్టార్‌గా అవతరించాడు. అల్లు అర్జున్ స్టైలిష్ పెర్ఫార్మెన్స్, సుక్కూ దర్శకత్వ ప్రతిభ, రష్మికా గ్లామర్ అపీరెన్స్, దేవీ సంగీతం 'పుష్ప' మొదటి భాగం అఖండం విజయంలో కీలక పాత్రలు పోషించాయి. ఈ సినిమా క్రేజ్‌తో రెండో భాగం 'పుష్ప ది రూల్' పై భారీ అంచనాలు నెలకొన్నాయి. అతి త్వరలోనే సినిమా సెట్స్ పైకి వెళ్ళబోతోంది. ఈ క్రమంలో ఈ సినిమా భారీ బిజెనెస్ జరుపుకున్నట్టు వార్తలొస్తున్నాయి. 'పుష్ప ది రూల్'కు ఆల్రెడీ రూ. 300 కోట్లకు పైగా నాన్ థియేట్రికల్ రైట్స్ కు గాను భారీ డీల్ సెట్ అయిందని వార్తలు వినిపిస్తుండగా.. ఇప్పుడు మొత్తం అన్నీ కలుపుకొని భారీ స్థాయిలో ఏకంగా రూ. 500 కోట్ల నుంచి రూ. 600 కోట్లవరకూ బిజినెస్ జరుపుకోనుందనే సమాచారం అందుతోంది. మొదటి భాగం సాధించిన భారీ విజయం వల్లనే ఇంతటి స్థాయిలో బిజినెస్ డీల్ దక్కిందని భావిస్తున్నారు. ప్రస్తుతం 'పుష్ప ది రూల్' చిత్రానికి సంబంధించి స్క్రిప్ట్ లాక్ చేసే పనిలో ఉన్నారు సుకుమార్ అండ్ టీమ్. మొదటి భాగానికి వచ్చిన విమర్శల్ని, స్క్రిప్ట్‌లో లోపాల్ని సవరిస్తూ రెండో భాగాన్ని మరింత పగడ్బందీగా రెడీ చేస్తున్నారట. ఇంకా.. 'పుష్ప ది రూల్' చిత్రంలో మరిన్ని ఆసక్తికరమైన పాత్రలు అభిమానుల్ని మెప్పిస్తాయని టాక్. అలాగే రెండో భాగంలో ఫహద్ ఫాజిల్, సునీల్, అనసూయ పాత్రలు మరింత పవర్‌ఫుల్‌గా ఉండబోతున్నాయని తెలుస్తోంది. రెడ్ సాండిల్ స్మగ్లింగ్ సిండికేట్‌కు కింగ్ అయిన 'పుష్ప'కు ఈ మూడు పాత్రలతో రకరకాల సవాళ్లు ఎదురవుతాయట. ఆ నేపథ్యంలో వచ్చే సన్నివేశాలన్నీ అభిమానులకు డబుల్ ట్రీట్ అవుతాయని ఫిల్మ్ నగర్ సమాచారం.

## భర్తకు బర్త్‌డే విషెస్ చెప్పిన కత్రినా



బాలీవుడ్ హీరో విక్కీ కౌశల్ బర్త్‌డే సందర్భంగా ఆయన భార్య, హీరోయిన్ కత్రీనా కైఫ్ స్పెషల్ బర్త్‌డే విషెస్ తెలిపింది. ప్రస్తుతం ఈ స్టార్ కపుల్ అమెరికాలో వేకేషన్‌ను ఎంజాయ్ చేస్తున్న సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో సోమవారం విక్కీ కౌశల్ బర్త్‌డే సందర్భంగా అతడికి సినీ ప్రముఖులు, ఫ్యాన్స్ నుంచి సోషల్ మీడియాల్లో శుభాకాంక్షలు వెల్లువెత్తున్నాయి. అలాగే పెళ్లి అనంతరం విక్కీ తొలి బర్త్‌డే సందర్భంగా కత్రీనా భర్తకు స్వీటెస్ట్ బర్త్‌డే విషెస్ తెలిపింది. ఈ నేపథ్యంలో భర్తతో క్లోజ్‌గా ఉన్న ఫొటోను తన ఇన్‌స్టాగ్రామ్‌లో షేర్ చేస్తూ.. 'న్యూయార్క్ వాలా బర్త్‌డే మై లవ్.. ఏ విషయాన్నైనా నువ్వు ఉత్తమమైనదిగా చేస్తావు..' అంటూ రాసుకొచ్చింది. ఈ ఫొటోలో విక్కీ కౌశల్, కత్రీనాను వెనకనుంచి హగ్ చేసుకుని ఆమెకు ముద్దు పెడుతూ కనిపించాడు. ఇక కత్రీనా పోస్ట్ చూసిన ఈ జంట ఫ్యాన్స్ తెగ మురిసిపోతున్నారు. ఈ జంటపై అభిమానం కురిపిస్తూ విక్కీకి బర్త్‌డే విషెస్ తెలుపుతున్నారు నెటిజన్లు.కాగా గతేడాది రాజస్థాన్‌లోని సవాయ్ మాధోపూర్ జిల్లా సిక్స్ సెన్సెస్ కోట, బర్వారాలో డిసెంబర్ 9న కత్రినా, విక్కీ వివాహం అంగరంగ వైభవంగా జరిగిన సంగతి తెలిసిందే. కొంతకాలంగా సీక్రెట్‌గా డేటింగ్‌లో ఉన్నారు. ఎప్పుడు ఈ జంట మీడియా ముందు బయట పడలేదు. ఎక్కడికి వెళ్లిన రహస్యంగా వెళ్లే ఈ జంట మీడియా ముందు మాత్రం దూరం పాటించేవారు. అలా పెళ్లి వరకు వీరి రిలేషన్‌ను గోప్యంగా ఉంచారు విక్కీట్రా.

## కొరటాల, ఎన్టీఆర్ సినిమాపై సర్వత్రా ఆసక్తి

### జూన్‌లో సెట్స్‌పైకి వెళుతుందంటూ టాక్



యంగ్ టైగర్ యన్టీఆర్ ఇటీవల 'ఆర్.ఆర్.ఆర్' చిత్రంతో బిగ్గెస్ట్ బ్లాక్ బస్టర్ అందుకున్న తరవాత తదుపరిచిత్రంపై అభిమానుల్లో ఆసక్తి నెలకొంది. ఈ సినిమాతో తారక్ పాన్ ఇండియా స్టార్‌గా అవతరించాడు. దీంతో టాలీవుడ్ లో అతడి స్థాయి మరింతగా పెరిగింది. ప్రస్తుతం తారక్ తదుపరి చిత్రం గురించి అభిమానులు ఆత్రుతగా ఎదురు చూస్తున్నారు.ఆర్‌సి 30గా పిలుచుకుంటున్న ఈ సినిమాకి కొరటాల శివ దర్శకుడు అన్న సంగతి తెలిసిందే. సామాజిక కథాంశాల్ని కమర్షియల్ కోణంలో ప్రెజెంట్ చేసి హిట్ కొట్టే ఈ దర్శకుడు ఆర్‌సి 30 కోసం ఒక అదిరిపోయే స్క్రిప్ట్ రాసుకున్నాడట. ఇటీవల మెగాస్టార్ చిరంజీవితో 'ఆచార్య' చిత్రం తీసి అభిమానుల్ని నిరాశపరిచిన కొరటాల.. ఈ చిత్రం విషయంలో మరింత జాగ్రత్తగా అడుగులేస్తున్నాడు. ఈ సినిమాలో యన్టీఆర్ పాత్ర అభిమానుల్ని ఎంతగానో ఆకట్టుకుంటుందని చెబుతున్నారు. ఇక ఈ సినిమా రెగ్యులర్ షూటింగ్ కు సంబంధించిన ఒక వార్త సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతోంది. ఈ చిత్రాన్ని జూన్ నుంచి సెట్స్ పైకి తీసుకెళ్ళాలని ఎ÷-లాన్ చేశారు. అయితే తాజా సమాచారం ప్రకారం.. ఈ సినిమా రెగ్యులర్ షూటింగ్ ను జూలై నుంచి మొదలు పెట్టబోతున్నారని తెలుస్తోంది. యన్టీఆర్ పుట్టినరోజు సందర్భంగా ఈ సినిమా షూటింగ్ గురించి అఫీషియల్ ఇన్ఫర్మేషన్ రాబోతోంది. ఇందులోని తన పాత్ర కోసం డిఫరెంట్ గా మేకోవర్ అవుతున్నాడు తారక్. ఆ పాత్ర కోసం ఏకంగా 8 నుంచి 9 కిలోల వరకూ బరువు తగ్గాడు. 'టెంపర్, అరవింద సమేత వీరరాఘవ' చిత్రాల్లో సిక్స్ ప్యాక్ బాడీతో అభిమానుల్ని మెప్పించిన తారక్.. ఆర్‌సి 30 లో కూడా తన మజిల్ పవర్‌ను చూపించబోతున్నట్టు టాక్. యన్టీఆర్, కొరటాల కాంబినేషన్ లో వచ్చిన 'జనతాగ్యారేజ్' మంచి సక్సెస్ సాధించింది. ఆ మూవీ తర్వాత మరోసారి ఈ ఇద్దరూ జోడీ కడుతున్న అవుతున్న నేపథ్యంలో ఈ సినిమాపై భారీ అంచనాలు నెలకొన్నాయి. యన్టీఆర్ ఆర్ట్స్, యువ సుధ ఆర్ట్స్ సంయుక్త నిర్మాణంలో ఈ సినిమా తెరకెక్కనుంది. పాన్ ఇండియా చిత్రంగా రూపొందుతోన్న ఈ సినిమాకి తమిళ యువ సంగీత తరంగం అనిరుధ్ రవిచందర్ సంగీతం అందిస్తున్నాడు.

## ఎఫ్3లో పూజా ఐటమ్ సాంగ్‌పై ఆసక్తి




విక్టరీ వెంకటేశ్, వరుణ్ తేజ్ హీరోలుగా మరోసారి సందడి చేయనున్న చిత్రం 'ఎఫ్ 3'. అనిల్ రావిపూడి దర్శకత్వం వహించిన ఈ మూవీ 'ఎఫ్ 2' చిత్రానికి సీక్వెల్ అని తెలిసిన విషయం తెలిసిందే. తమన్నా, మెహ్రీన్ హీరోయిన్లుగా నటించిన 'ఎఫ్ 3' మే 27న ప్రపంచవ్యాప్తంగా ప్రేక్షకుల ముందుకు రానుంది. ఇటీవల విడుదలైన టీజర్‌కు మంచి రెస్పాన్స్ వచ్చింది. ఇవేకాకుండా అంతకుముందు రిలీజైన రెండు సింగిల్స్ ప్రేక్షకాదరణ పొందాయి. ఇప్పుడు తాజాగా మూడో సింగిల్‌ను విడుదల చేయనున్నారు. 'లైఫ్ అంటే ఇట్టా ఉండాలా' అంటూ సాగే లిరికల్ సాంగ్‌ను మే 17న రిలీజ్ చేయనున్నారు. దీనికి సంబంధించిన ప్రోమోను సోమవారం (మే 16) బయటకు వదిలారు. ఇందులో స్పెషల్ అట్రాక్షన్‌గా బుట్టబొమ్మ పూజా హెగ్డే నిలవనుంది. మోస్ట్ గ్లామరస్‌గా ఉన్న పూజా హెగ్డే పోస్టర్‌ను 'పార్టీ సాంగ్ ఆఫ్ ది ఇయర్'గా రిలీజ్ చేశారు. ఈ పార్టీ నంబర్ సాంగ్‌ను కాసర్ల శ్యామ్ రచించగా, రాహుల్ సిప్లిగంజ్, గీతా మాధురి ఆలపించారు. దేవీ శ్రీ ప్రసాద్ సంగీతం అందించారు.

Edited, Printed, Published & owned by **GOSUKONDA PRUDHVIRAJU**, Published From, H.No. 6-17, VI:PALIVELA, MANDAL:MUNUGODE, DIST: NALGONDA - 508244, TELANGANA,
Printed at **GPR PUBLICATIONS**. H.NO: 6-17, VI:PALIVELA, MANDAL:MUNUGODE, DIST: NALGONDA - 508244, Editor: **GOSUKONDA PRUDHVIRAJU**,
TITLE CODE.TELTEL02057, Cell:8464816456 Email: aksharavelugudaily@gmail.com, Website: www.aksharavelugu.com